
సోమవారం 9 మార్చి 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సాధికారతకు
## పునాది టీడీపీ
- వివరాలు 7 లో..







# 'స్వయం'కు నేనే బ్రాండ్!

ఈ ఏడాదిలో మరో 5 లక్షలమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం ప్రకటించారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్షమంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటినుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్షగా వివరించారు.అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్‌వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి 'స్వయం ఏపీ' లోగోను ఆవిష్కరించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు.

- ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించుకున్న సీఎం
- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- ఎస్‌జీహెచ్‌లకు రూ.10.1వేల కోట్ల మెగా చెక్కు అందజేత
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2



## మీ చైతన్యం భేష్!

- స్టాల్లలో మహిళల ఉత్సాహానికి మురిసిన చంద్రబాబు
- మహిళల వ్యాపార మెలకువలను ఆసక్తిగా తెలుసుకున్న సీఎం

3

టీడీపీ హయాంలోనే
## మహిళా సంక్షేమం

- ఆస్తిలో సమానహక్కు కల్పించింది ఎన్టీఆర్
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



8

## పోలీసు శాఖకు మల్లేశ్వరి ఆదర్శం



- రిటైర్ ఎస్పీ సేవలు అభినందనీయం
- హోంమంత్రి వంగలపూడి అనిత
- మహిళా దినోత్సవాన ఇంటికివెళ్లి అభినందన

8

## మంగళగిరిలో నేడు మంత్రి లోకేష్ పర్యటన

7

4

నింగీ నేలా
## నీవే తల్లీ..!







## శెభాష్ టీమ్ ఇండియా

"శెభాష్ టీమిండియా.. దేశం మీ విజయాన్ని చూసి గర్విస్తోంది": - సీఎం చంద్రబాబు

## దేశం గర్విస్తోంది

జనసమూహం మధ్య టీమిండియా.. టీ20 ప్రపంచకప్‌ను నిలబెట్టుకోవడం చూసి మనసు ఉత్సాహంతో గంతులేసింది. - మంత్రి లోకేశ్

4

చైతన్యరథం



# 'స్వయం'కు నేనే బ్రాండ్!

అమరావతి, (చైతన్య రథం): ఈ ఏడాదిలో మరో 5 లక్షలమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం ప్రకటించారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్షమంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటినుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్షగా వివరించారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్‌వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి 'స్వయం ఏపీ' లోగోను ఆవిష్కరించారు. ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

## మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు

'తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకులోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు.. వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలుతీసుకోవడం ఉన్నతస్థానాలకు తీసు కెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడ పడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్

'కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలా సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ.5 వేలు డిపాజిట్ చేశాం. స్కూల్‌కు వెళ్లే 8, 9,10 తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించాను' అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.



- ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించుకున్న సీఎం
- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- ఎస్‌జీహెచ్‌లకు రూ.10.1వేల కోట్ల మెగా చెక్కు అందజేత
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు

డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా-ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి' అని ముఖ్యమంత్రి తెలిపారు.

## 'స్వయం' బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్

'ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. 'స్వయం ఏపీ బ్రాండ్'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యం. మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారు. కావాల్సిన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యత నాది. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలది. మీ ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటాము. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. మహిళా పారిశ్రామికవేత్తలుగా నా భార్య, కోడలు సమర్థవంతంగా రాణిస్తున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో నేను, లోకేష్ గౌరవంగా రాజకీయాలు చేస్తున్నాం. వారిలాగే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తాం' అని సీఎం ప్రకటించారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సురక్షితం

'మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతాం. మహిళా అభివృద్ధి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించాం. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలి. అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలన్నది నా కోరిక. మహిళా సంఘాలు, ఎంఎస్ఎంఈలు తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వయం బ్రాండ్‌ను ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడతాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారుచేశారు. మహిళలకు రక్షణ కరవైంది. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలి. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి. సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయి. విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది' అని సీఎం అభిప్రాయపడ్డారు.

## ఉమ్మడి కుటుంబమే అతిపెద్ద సంపద

'మనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. మన దేశానికి ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద. రేషన్, పెన్షన్, ఇంటి కోసం కుటుంబం విడిపోకూడదు. కుటుంబం వల్ల మనకు భద్రత వస్తుంది. పెద్ద వయసులో తల్లితండ్రులు ఒంటరిగా ఉండిపోతున్నారు. వృద్ధాప్య రేటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. అదనంగా పెన్షన్, కుటుంబాన్ని బట్టి డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. కొందరు అసలు వద్దనుకుంటున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చాం. ఇద్దరు పిల్లలుంటే మహిళలకే కాకుండా మగవారికీ రెండు నెలలపాటు మెటర్నిటీ సెలవులిస్తాం. రాష్ట్రంలో ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలి. అది సుపరిపాలనతోనే సాధ్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కార్యక్రమంలో మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చారు.







# మీ చైతన్యం భేష్!

## స్టాళ్లలో మహిళల ఉత్సాహానికి మురిసిన చంద్రబాబు

## మహిళల వ్యాపార మెళకువలను ఆసక్తిగా తెలుసుకున్న సీఎం







అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతి పరేడ్ గ్రౌండ్సులో మహిళలు రూపొందించిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా పరిశీలించారు. చేతితో నేసిన చీరలు, తోలుబొమ్మలు, గుర్రపుడెక్కతో రూపొందించిన బుట్టలు, మిల్లెట్ ఉత్పత్తులతో స్టాళ్లను మురిపెంగా పరిశీలించారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ ఏవిధంగా ఉంటుంది..? ఏమైనా ఇబ్బందులు ఉంటున్నాయా..? ప్రభుత్వంనుంచి ఇంకెలాంటి సహకారం కావాలని మహిళలను సీఎం చంద్రబాబు నాయుడు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన శిక్షణతో పులివెందులలో మిల్లెట్ టిఫిన్స్, బిస్కట్లువంటి ఆహార ఉత్పత్తులు విక్రయిస్తున్నట్టు ప్రమీల అనే మహిళ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గర్వంగా చెప్పుకుంది. అయితే ఉత్పత్తులు వినియోగించిన తరువాత వినియోగదారుల ఆరోగ్యం ఎలా ఉంటుందోననే అంశంపైనా వ్యాపార అధ్యయనం చేసుకోవాలని ప్రమీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏజెన్సీ మండలాల్లో నేచురల్ ఫార్మింగ్ ద్వారా చెర్రీ టమాట, స్ట్రాబెర్రీవంటి తోటలకు సంబంధించిన స్టాల్‌ను సీఎం పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, శిక్షణ తీసుకుని పెరటికోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్న మహిళ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు ఆసక్తిగా పరిశీలించారు. శక్తి టీం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా.. ఆత్మహత్య చేసుకోబోతోన్న తన ప్రాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి టీం సభ్యులు కాపాడారని సీఎంకు శిరీష అనే మహిళ వివరించారు. తనకిప్పుడు మెగా డీఎస్సీలో టీచర్ ఉద్యోగం వచ్చిందని సీఎంకు సంతోషంగా చెప్పిన శిరీష, ఆరేళ్ల చిన్నారి నాన్ చాక్ ప్రదర్శనను తిలకించి అభినందించారు. స్టాళ్లను ఏర్పాటు చేసిన మహిళల విజ్ఞప్తితో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.











# దేశం గర్విస్తోంది!

## ప్రపంచకప్ టీ20 విజయంపై ప్రశంసలు



టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు అభినందించారు. టీమ్ ఇండియా విజయంపై స్పందిస్తూ.. దేశం గర్వపడేలా చేశారంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచకప్ విజయం సమష్టి కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయాన్ని ఆనందంతో నింపిందన్నారు.

### ఈ విజయంతో దేశం గర్వపడుతోంది: రాష్ట్రపతి ముర్ము

ప్రపంచకప్ విజయం దేశం గర్వపడేలా చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత్ జట్టుకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. "మూడుసార్లు కప్‌ను గెలుచుకున్న ఏకైక జట్టుగా భారత్ ఘనత సాధించింది. వరుసగా 2సార్లు కప్‌ను గెలుచుకున్న జట్టుగానూ భారత్ ఖ్యాతి గడించింది. భవిష్యత్‌లో మన క్రికెట్ జట్టు మరిన్ని విజయాలు సాధించాలి" అని రాష్ట్రపతి ట్వీట్ చేశారు.

### శెభాష్ టీమ్ ఇండియా: సీఎం చంద్రబాబు

టీ20 ప్రపంచకప్ గెలుపొందిన భారత్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు అభినందనలు తెలిపారు. మూడు సార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. ఇది టి20 ఫార్మాట్ క్రికెట్‌లో భారతదేశ ఆధిపత్యాన్ని సుస్థిరంచేసే మైలు రాయి."శెభాష్ టీమిండియా.. దేశం మీ విజయాన్ని చూసి గర్విస్తోంది"అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికపై పేర్కొన్నారు.

### దేశం గర్విస్తోంది: మంత్రి లోకేశ్

భారత క్రికెట్ చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందని ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. "అహ్మదాబాద్‌లో జనసమూహం మధ్య టీమిండియా.. టీ20 ప్రపంచకప్‌ను నిలబెట్టుకోవడం చూసి మనసు ఉత్సాహంతో గంతులేసింది. స్టేడియంలోని వాతావరణం మరపురానిది. సంజు సామ్సన్, అభిషేక్ శర్మ అద్భుతమైన ఆటతీరు, విజయాన్ని నమోదు చేయడానికి జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శించిన ఆట నైపుణ్యం అద్భుతం. ఆటలోని అత్యుత్తమ ప్రదర్శనను బయటకు తెచ్చిన అద్భుతమైన టోర్నమెంట్‌ను నిర్వహించినందుకు ఐసీసీకి అభినందనలు. మరోసారి ఛాంపియన్స్‌గా నిలిచిన భారత్‌కు అభినందనలు. ఈ విజయంతో దేశం మొత్తం గర్వపడుతోంది" అని లోకేశ్ ఎక్స్ వేదికపై వ్యాఖ్యానించారు.

అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ కప్ టీ20 ఫైనల్స్‌లో క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్‌ని స్టేడియంలో కలవడం ఆనందంగా ఉంది. అలాగే, ఆర్సెల్లర్ మిట్టల్, వీణ ఆదిత్య మిట్టల్‌తోనూ సమావేశమయ్యాను. త్వరలో అనకాపల్లిలో జరిగే ఏఎంఎన్ఎస్ శంకుస్థాపన కోసం ఎదురు చూస్తున్నాను.

అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్స్‌లో, కేంద్ర హోంమంత్రి అమిత్ షాజీని తన ఉల్లాసభరితమైన మనవడితో కలవడం నిజంగా అదృష్టం! మన నాయకుడు చంద్రబాబు తరఫున ఆయనకు అభినందనలు తెలిపాను. అలాగే, కేంద్రం నుండి అందుతోన్న మద్దతుకు ఏపీ ప్రజల నుంచి కృతజ్ఞతలు అందచేశాను.

క్రికెట్ దిగ్గజాలు ఎంఎస్ ధోని, వెంకటేష్ ప్రసాద్‌లతోపాటు ఐసీసీ ఛైర్మన్ జైషాను కలవడం ఆనందంగా ఉంది. టీ20 ప్రపంచ కప్ నిర్వహణ.. అత్యధిక ప్రేక్షకులను, వీక్షకులను సాధించడంలో అద్భుతమైన ప్రదర్శనకు నేను జై భాయ్‌ని అభినందించాను.

ప్రపంచకప్ టీ20 ఫైనల్స్ తిలకించేందుకు అహ్మదాబాద్ వెళ్లిన మంత్రి లోకేష్.. అక్కడినుంచి వివిధ సందర్భాలలో చేసిన ట్వీట్ల సారాంశం.













# కొన్ని శంకుస్థాపనలు..
# పలు ప్రారంభోత్సవాలు!

## మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి అడుగులు


అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపనలు చేశారు. డ్వాక్రా మహిళలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్, టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చేలా వివిధ నిర్మాణాలను అందుబాటులోకి తెస్తూ పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.50లక్షలతో మారేడుమిల్లి పంచాయతీ పరిధిలో వెదురు ఉత్పత్తుల తయారీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన. బాంబూ ప్రైమరీ ప్రాసెసింగ్‌కు ఉపయోగపడేలా వెదురు ఉత్పత్తుల కేంద్రం. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే... సుమారు 1500 మంది మహిళా రైతులకు ఏడాదికి రూ.15 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడిలో రూ.10 కోట్ల వ్యయంతో లక్ పతీ దీదీ పార్క్ పేరుతో లైవ్లీహుడ్ టెక్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన. నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి పెంపు, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెట్ లింకేజీవంటి సేవలను అందించనున్న లక్ పతీ దీదీ పార్క్. 89 లక్షలమంది డ్వాక్రా మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు అరకులో శిక్షణ కేంద్ర నిర్మాణానికి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ. 2.12 కోట్ల ఖర్చుతో గొల్లపూడిలో డ్వాక్రా మహిళల కోసం ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి. చేనేత, డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు దోహద పడేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేశారు. మధ్యవర్తుల ప్రమేయం తగ్గించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.



# నింగీ నేలా నీవే తల్లీ..!

అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళకు వేనవేల వందనాలు చెప్పారు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్. ఈమేరకు ఎక్స్ వేదికగా మహిళలపట్ల తన అంతరంగాన్ని బహిర్గతం చేస్తూ.. "అమ్మా! నీవు ఆకాశంలో సగం కాదమ్మా! నింగీ నేలా నీవేనమ్మా! ఈ సృష్టి మీది. మా జన్మ మీది. అమ్మ జన్మనిస్తే.. జీవితాంతమూ అమ్మమ్మ, నాన్నమ్మ, అక్కా, చెల్లి, భార్య, అత్త, పెద్దమ్మ, పిన్ని, వదిన, మరదలిరూపంలో మనల్ని కంటికి రెప్పలా కాచే మాతృమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.

మహిళల్ని గౌరవించాలనే గొప్ప నైతిక విలువలను నా తల్లి ఉగ్గుపాలతోనే నేర్పింది. తాత తెలుగింటి ఆడపడుచులకు అన్నగా ఆస్తిహక్కు ఇచ్చారు. నా తండ్రి మహిళా సాధికారతకు స్వయంశక్తి సంఘాలను ఆరంభించారు. ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. స్త్రీశక్తి, తల్లికివందనం పథకాలు



మహిళామణులకు మా కూటమి ప్రభుత్వం ఇచ్చినగౌరవం. మహిళలను గౌరవించేలా పిల్లలు ఎదగాలని నైతిక విలువల సలహాదారులుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించాం. వారి దిశానిర్దేశంలో నైతికవిలువలు పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాం. పాఠ్యపుస్తకాలలో ఎక్కడ స్త్రీ పురుషుల చిత్రాలున్నా వారిద్దరూ సమానంగా ఉన్న ఫోటోలనే వేశాం. ఆడపిల్లలా ఏడవొద్దు, గాజులు తొడుక్కోలేదు, చీర-గాజులు పంపిస్తా వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పని చెబుతాను. సినిమాలు, సీరియళ్ల, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని పోరాడుతున్నాను. అది ఇది ఏమని అన్నిరంగాల్లో దూసుకు పోతోన్న మహిళామూర్తుల శక్తికి, సహనానికి, అనురాగానికి వేనవేల వందనాలు" అని పేర్కొన్నారు.

# సాధికారతే లక్ష్యంగా సెర్ప్, మెప్మా ఒప్పందాలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా వివిధ సంస్థలతో సెర్ప్, మెప్మా సంస్థల ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అమరావతి పరేడ్ గ్రౌండ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందాలు సాగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో సెర్ప్, మెప్మా సంస్థలు 36 ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.



## ఒప్పందాల వివరాలు

- పట్టణ ప్రాంతాల్లో 260 ఎగ్ కార్ట్స్ సహా మహిళలతో మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటుకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీతో మెప్మా ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీ సంఘాల మహిళలు తీసుకునే రుణాలపై డేటా డ్రివెన్ క్రెడిట్ అసెస్మెంట్ మోడల్స్ తయారీకి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం.
- మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్, ఆధునిక రీటైల్ కియోస్కల ఏర్పాటుకు రీకనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌లకు ఆహారపదార్థాల కోసం యంత్రపరికరాలను అందించేందుకు కూలెక్స్ ఇండస్ట్రీస్‌తో ఒప్పందం.
- స్వయం ఏపీ ఎంటర్‌ప్రైజ్ ఏర్పాటు, మార్కెటింగ్ లింకేజ్ కోసం నిర్మాణ్ ఆర్గనైజేషన్‌తో ఒప్పందం.
- అరకు కాఫీ, చాయ్ రాస్తాలాంటి అవుట్ లెట్స్ ఏర్పాటుకు ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఆర్థిక సహకారం కోసం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీ మహిళల కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించేలా ఈజీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- తిరుపతి క్యాంటీన్ల నిర్వహణకు స్వయం సహాయ సంఘాల మహిళలకు ఆర్థిక సహకారం అందించేలా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుతో ఒప్పందం.
- మిల్లెట్లతో తయారైన పదార్థాల రీటైల్ అవుట్ లెట్‌ల ఏర్పాటుకు 9 నట్జ్ మిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా సంఘాలు ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసుకునేలా డిజిటల్ డీపీఆర్‌లు సిద్ధం చేసుకునేలా సహకారం కోసం ఫిన్ వోయిస్ ఓపెన్ బిజినెస్ సొల్యూషన్స్‌తో ఒప్పందం.
- సౌందర్య ఉత్పత్తుల్లో వినియోగించే సముద్రపు నాచు సాగులో స్వయం సహాయ సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీతో ఒప్పందం.
- సీవీడ్ కల్చర్‌లో మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల తయారీ కోసం సీఎస్ఐఆర్‌తోనూ కీలకమైన ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- ఎస్‌హెచ్‌జీ మహిళలకు సీవీడ్ ఉత్పత్తులు, విలువ జోడింపు, శిక్షణ కోసం కేరళకు చెందిన అమృత విశ్వ విద్యాపీఠంతో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- వెలుగు 2.0 ద్వారా ఎస్‌హెచ్‌జీ పారిశ్రామిక వేత్తలను బలోపేతం చేసేలా శిక్షణ, ప్రొఫైలింగ్, మార్కెట్ స్కేల్ అప్ కోసం ఎక్స్ఎల్ఆర్ఐ సంస్థతో ఒప్పందం.
- పొదుపు చేసిన మొత్తాలను వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన సహకారం కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో సెర్ప్ ఒప్పందం.
- సర్క్యులర్ ఎకానమీ మోడల్ ద్వారా చేనేత వస్త్రాల జాబ్ వర్క్‌ను విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ అంశాల్లో ఆప్కో మాజిక్ వీవ్స్‌తో ఒప్పందం.
- మహిళా ఎఫ్‌పీఓల బలోపేతం, మార్కెట్ లింకేజి, సహా వివిధ అంశాలపై సహకారం కోసం ఐఐఎం విశాఖపట్నంతో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- దేశీయ పౌల్ట్రీ ఉత్పత్తులు, ప్రకృతి సేద్యం ల్యాండ్‌స్కేప్‌లాంటి అంశాల్లో  సహకారం కోసం వాసన్‌తో ఒప్పందం.
- లైవ్ స్టాక్ వ్యాల్యూ చైన్స్, ఎఫ్‌పీఓలకు సాంకేతిక మద్ధతు అందించేందుకు హైఫెర్ ఇంటర్నేషనల్‌తో కుదిరిన ఒప్పందం
- ఎఫ్‌పీఓ సర్టిఫికేషన్, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించే అంశాలకు మద్దతు ఇచ్చేలా విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్‌తో ఒప్పందం.
- మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సహా, క్రెడిట్ రెడీనెస్ కోసం కాల్గుడి డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- మహిళా ఎఫ్‌పీఓలకు ప్రోత్సాహం, ఉత్తరాంధ్రలోని గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి కోసం బాపూజీ రూరల్ ఎన్ లైట్మెంట్ డెవలప్మెంట్ సొసైటీతో ఒప్పందం.
- మహిళా రైతులు, ఎఫ్‌పీఓలుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సలహాలను ఇచ్చేందుకు డిజిటల్ గ్రీన్ ట్రస్ట్‌తో ఒప్పందం చేసుకున్న సెర్ప్.
- స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ ఆడిట్స్, కెపాసిటీ బిల్డింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ అంశాల్లో హకారం కోసం ఫుడ్ సేఫ్టీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో నడిచే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సహకారం హ్యాండ్లూమ్ క్లస్టర్ డెవలప్మెంట్ కోసం ఇండియన్ ఎంపోరియంతో ఒప్పందం.
- మహిళా సంఘాల సంస్థలు ఉత్పత్తి చేసిన హ్యాండ్లూమ్ వస్త్రాల ఎగుమతి, మార్కెటింగ్ లింకేజ్ కోసం ఎంబ్యోమ్ కన్సల్టింగ్ సర్వీసెస్‌తో ఒప్పందం
- మిల్లెట్ క్లస్టర్ల అభివృద్ధి, బ్రాండింగ్‌లాంటి అంశాల్లో యాక్సెస్ లైవ్లీ హుడ్స్ కన్సల్టింగ్ ఇండియా లిమిటెడ్‌తో సెర్ప్ ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీ సంస్థలు ఉత్పత్తి చేసిన సుగంధ ద్రవ్యాలు, పచ్చళ్ల తయారీ ఇతర ప్రాసెసింగ్ కోసం ఎంఎస్ఎంఈతో ఒప్పందం.
- స్వయం సహాయ మహిళా సంఘాలకు గ్రామీణ సంస్థల ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్‌లాంటి అంశాల కోసం సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్మెంట్‌తో మెప్మా ఒప్పందం.
- 800కుపైగా ఎస్‌హెచ్‌జీలు చాయ్ రస్తా, కాఫీ అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు వీలుగా చాయ్ రాస్తా ఆస్పిరేషనల్ ఫుడ్స్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్న మెప్మా
- 20 వేల తిరుపతి క్యాంటీన్ అవుట్ లెట్స్‌ను స్వయం సహాయ సంఘాల మహిళలు ఏర్పాటు చేసేలా సారా ప్రాజెక్ట్స్- తిరుపతి క్యాంటీన్స్ సంస్థతో ఒప్పందం.
- కమ్యూనిటీ హెల్త్ ప్రొఫైలింగ్, ఎస్‌హెచ్‌జీ మహిళల కుటుంబాలకు హెల్త్ స్క్రీనింగ్ కోసం స్వస్తి ది హెల్త్ కేటలిస్ట్ సంస్థతో ఒప్పందం.
- మొబైల్ డెసెర్ట్ తయారీ ఈవీ వాహనాల నిర్వహణకు ద థిక్ షేక్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌తో ఒప్పందం
- గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం డిజిటల్ స్టోర్ ఫ్రంట్ ద్వారా మార్కెటింగ్ చేసుకునేందుకు సహకారం అందించేలా ఫ్లిప్ కార్ట్‌తో ఒప్పందం.
- ఎస్‌హెచ్‌జీ క్లస్టర్ డెవలప్మెంట్, శిక్షణ, పరిశ్రమలకు ప్రోత్సాహం తదితర అంశాల్లో సాయం అందించేలా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం.
- వస్త్రాల తయారీ, శిక్షణ, అరకు కాఫీ ఆన్ వీల్స్‌లాంటి వాటిలో సహకారం కోసం ఏపి ఐటీసీఓ సంస్థతో ఒప్పందం
- స్వయం సహాయ సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన, శిక్షణ, సహకారం కోసం మొత్తం 36 సంస్థలతో మెప్మా, సెర్ప్ ఒప్పందాలు
- ఆర్థిక, వ్యవసాయ, సీవీడ్, హ్యాండ్లూమ్, ఫుడ్ సర్వీస్, హెల్త్, డిజిటల్, ఎంఎస్ఎంఈ, నైపుణ్య కల్పన తదితర రంగాల్లో కుదిరిన ఒప్పందాలు.
- వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమంలో భాగంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్న ప్రభుత్వం.
















# సాధికారత నుంచి పారిశ్రామికవేత్తల వరకూ..

## మహిళలకు సీఎం చంద్రబాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, తల్లులకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడంనుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం.. నేడు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేవరకూ కొనసాగుతోంది. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీశక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లువంటి పథకాలను అమలు చేస్తోంది. మెగా డీఎస్సీ ద్వారా 7955మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నాం. ఐదు లక్షలమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని... ఇప్పటికి లక్షమంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేశాం. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ.... కేంద్రంతో కలిసి మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నుండి రక్షణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాం. మహిళల అభ్యున్నతి, భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. మహిళా సాధికారత విషయంలో మరిన్ని విజయాలు సాధించేందుకు మీ అందరి సహకారం, భాగస్వామ్యం కోరుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.





తెలుగుదేశం - కూటమి ప్రభుత్వాల హయాంలో

### మహిళా సంక్షేమ ఘట్టాలు

(2014నుంచి ఇప్పటివరకు)

- మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా వ్యవస్థను బలోపేతం చేసి లక్షలాది మహిళలకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు అందించే విధానం అమలు చేసింది.
- డ్వాక్రా మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పసుపు కుంకుమ పథకం ద్వారా సుమారు 93 లక్షల మహిళలకు రూ.10 వేల చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సాయం అందించింది.
- డ్వాక్రా మహిళలపై ఉన్న రుణభారం తగ్గించేందుకు రుణమాఫీ కార్యక్రమాన్ని అమలుచేసి వారికి కొత్తగా రుణాలు పొందే అవకాశం కల్పించింది.
- మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దీపం పథకం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందించింది.
- బాలికల విద్యను ప్రోత్సహించేందుకు తల్లికి వందనం పథకం అమలు చేసి లక్షలాది తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేసింది.
- మహిళలు, యువతులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి ప్రతిరోజూ లక్షలాది మహిళలకు ప్రయోజనం చేకూరుస్తోంది.
- గ్రామీణ మహిళల జీవనోపాధి మెరుగుదలకు సున్నా వడ్డీ రుణాల పరిమితిని రూ.5 లక్షలకు పెంచింది.
- ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.50 వేలనుంచి రూ.5 లక్షల వరకూ వడ్డీలేని రుణాలిచ్చే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు పెట్టుబడి రాయితీని 35శాతం నుంచి 45శాతానికి పెంచింది.
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించేందుకు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చింది.
- గ్రామీణ మహిళలకు శిక్షణ, మార్కెటింగ్, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తూ "వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టింది.
- గ్రామీణ మహిళలకు ఆదాయం వచ్చేలా డీజీ లక్ష్మీ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ట్యాబ్లు పంపిణీ చేసి కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించింది.
- మహిళలు కుటీర, చిన్నతరహా పరిశ్రమలు ప్రారంభించేందుకు బ్యాంకుల ద్వారా రూ.3 లక్షలనుంచి రూ.20 లక్షల వరకు రుణాల లింకేజీ కల్పించింది.
- ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ఉన్నతి పథకం ద్వారా రుణ పరిమితిని రూ.2 లక్షలనుంచి రూ.5 లక్షలకు పెంచి మహిళా సంఘాలకు రూ.25 లక్షల వరకూ రుణాలు అందించింది.
- అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సంక్షేమం కోసం జీతాలను గణనీయంగా పెంచి వారి సేవలను 62 ఏళ్ల వరకు కొనసాగించేలా నిర్ణయాలు తీసుకుంది.
- గ్రామీణ ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, తల్లి-శిశు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది.
- గర్భిణీలు మరియు ప్రసవానంతర తల్లులకు ఉచిత రవాణా అందించేందుకు తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించింది.
- గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషకాహారం అందించేందుకు అన్న అమృత హస్తం పథకం అమలు చేసింది.
- గర్భిణీల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించింది.
- పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు సహాయం చేయడానికి చంద్రన్న పెళ్లి కానుక పథకం అమలు చేసి లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సాయం అందించింది.
- ముస్లిం మైనారిటీ బాలికల వివాహానికి దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించింది.
- మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రోషిణి కార్యక్రమం ద్వారా శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందించింది.
- వితంతు మహిళల సంక్షేమం కోసం వితంతు పెన్షన్లను పెంచి వారికి ఆర్థిక భద్రత కల్పించింది.
- మహిళల పేరుమీద ఇళ్ల పట్టాలు ఇచ్చి వారికి ఆస్తి హక్కు మరియు ఆర్థిక భద్రత కల్పించే విధానం అమలు చేసింది.
- మహిళలకు స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్ అమలు చేసి గ్రామీణ రాజకీయాల్లో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసింది.
- మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ అమలు చేసి ఉపాధి అవకాశాలను పెంచింది.
- మహిళా భద్రత కోసం మహిళా పోలీస్ స్టేషన్లు, మహిళా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసింది.
- ఆర్టీసీలో మహిళా కండక్టర్ల నియామకంతో మహిళలకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించింది.
- బాలికల విద్యను ప్రోత్సహించేందుకు పాఠశాలకు వెళ్లే విద్యార్థినులకు ఉచితసైకిళ్లు పంపిణీ చేసింది.
- అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లింపులు ప్రారంభించి వారి సేవలకు గౌరవం కల్పించింది.
- మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ ప్రతిరోజూ సగటున 15 నుంచి 25 లక్షల మంది ప్రయాణించేలా చేసింది.
- మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ కొనుగోళ్లలో 45% రిజర్వేషన్ కల్పించే విధానాన్ని అమలు చేస్తోంది.
- రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2.5 లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో శిక్షణ, రుణాలు, మార్కెటింగ్ సహాయం అందిస్తోంది.
- మహిళల ఆర్థిక స్వావలంబన పెంచేందుకు స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది.
- మహిళా సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి 2026-27 బడ్జెట్‌లో మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు కేటాయించింది.
- ప్రతి తల్లికి ఆర్థిక భరోసా కల్పించేందుకు "తల్లికి వందనం" పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించింది.
- గ్రామీణ మహిళా, శిశు సంక్షేమాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 9,958 అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది.
- 4,687 మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా మార్చి సేవలను విస్తరించనుంది.
- అదనంగా 192 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లో సేవలను పెంచనుంది.
- గర్భిణీలు, చిన్నారుల పోషణ మరియు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే చర్యలు చేపడుతోంది.
- మహిళలను ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థితి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా శిక్షణ, రుణాలు, మార్కెట్ అవకాశాలను కల్పిస్తోంది.




## జగన్ హయాంలో మహిళలపై కక్షసాధింపు ఘట్టాలు

- చేయూత పథకంకింద 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయలేదు.
- ఐదేళ్లలో ఒక్కో మహిళకు రూ.1.8 లక్షలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.75 వేలే ఇచ్చి భారీ ఆర్థిక నష్టం కలిగించారు.
- డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తామని చెప్పి సుమారు రూ.27,451 కోట్ల రుణమాఫీ అమలు చేయలేదు.
- సున్నా వడ్డీ రుణాల పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.3 లక్షలకు తగ్గించారు.
- వడ్డీ రాయితీగా ఇవ్వాల్సిన రూ.6 వేల కోట్లలో కేవలం రూ.1,260 కోట్లు మాత్రమే ఇచ్చారు.
- మహిళల పొదుపు నిధులైన సుమారు రూ.10 వేల కోట్లను ఇతర అవసరాలకు మళ్లించారు.
- పేద కుటుంబాల ఆడపిల్లలకు అండగా ఉన్న పెళ్లి కానుక పథకాన్ని రద్దు చేశారు.
- బాలికల చదువును ప్రోత్సహించే సైకిల్ పథకాన్ని నిలిపివేశారు.
- గర్భిణీల కోసం ఉన్న తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను నిలిపివేశారు.
- గిరిజనప్రాంతాల్లో మహిళలకోసం ఏర్పాటుచేసిన ఫీడర్ అంబులెన్సులను కూడా నిలిపివేశారు.
- పేదల ఆకలితీర్చే అన్న క్యాంటీన్లను రద్దుచేశారు.
- ఉచిత ఇళ్ల పేరుతో మహిళల నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు బలవంతంగా వసూలు చేశారు.
- సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు.
- గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచి పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెంచారు.
- రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరిగి 2022లో 25,503 కేసులు నమోదయ్యాయి.
- అత్యాచారాలు, అత్యాచార యత్నాలు కూడా గణనీయంగా పెరిగాయి.
- వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు మరియు చిన్నారులు అదృశ్యమయ్యారు.
- మహిళల భద్రత కోసం ప్రకటించిన పథకాలు కేవలం ప్రచార స్థాయిలోనే ఉండి ప్రాయోగికంగా ఫలితాలు ఇవ్వలేదు.
- నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ విస్తరణవల్ల మహిళల భద్రతపై ప్రతికూల ప్రభావం పడింది.

## మన ఎదుగుదలే

# ముఖ్యమంత్రి సంకల్పం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మంత్రి గుమ్మడి
- ప్రపంచాన్ని నడిపే శక్తి మహిళలే: బీజేపీ అధ్యక్షుడు మాధవ్





అమరావతి(చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులు షర్మిల, మహిమ, మహిళా మంత్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు మహిళా ఎంటర్ ప్రెన్యూర్లను సత్కరించారు. అలాగే డ్వాక్రా గ్రూపుల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించే ఉద్దేశంతో రూపొందించిన "స్వయం ఏపీ" బ్రాండ్ పేరు, లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. డ్వాక్రా సంఘాల ఆర్థికాభివృద్ధికి మద్దతుగా రూ.10,102కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును మహిళలకు అందజేశారు. అదేవిధంగా సెర్ప్ ఆధ్వర్యంలో 26 ఎంవోయూలు, ఇతర విభాగాలనుంచి 15 ఎంవోయూలను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ...ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబులక్ష్యమన్నారు. డ్వాక్రా మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ లక్షల్లో సంపాదిస్తున్నారని ప్రశంసించారు. "సూపర్ సిక్స్" పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని, అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇచ్చి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. కుటుంబాల ఆర్థికస్థితి మెరుగుపడేలా ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో కనీసం ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. మహిళల అభ్యున్నతికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. నేటి ప్రపంచాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలేనని, అన్నిరంగాల్లో వారు అద్భుత విజయాలు సాధిస్తున్నారన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, బీసీ సంక్షేమ మంత్రి సవిత, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సెర్ప్ సీఈవో కరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ అనురాధ, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో నేడు మంత్రి లోకేష్ పర్యటన

మంగళగిరి (చైతన్య రథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం తన నియోజకవర్గంలో పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు తాడేపల్లి పట్టణం సీతానగరం వద్ద మహానాడు రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపనచేస్తారు. 11 గంటలకు తాడేపల్లిపట్టణం నులకపేటలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తారు. 12.10కి మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో హైలెవల్ ఛానెల్‌ను ప్రారంభిస్తారు. 1.30కు దుగ్గిరాల మండలం పెనుమూలిలో లైబ్రరీ ప్రారంభిస్తారు. 2.30కు దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తారు. 3.20కి దుగ్గిరాలలో రామాలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

# మహిళా సాధికారతకు పునాది టీడీపీ

- చంద్రబాబు సారథ్యంలో మహిళల సంక్షేమం, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం/ గాజువాక (చైతన్య రథం): సృష్టికి మూలం, సమాజ ప్రగతికి దారిదీపమైన మహిళలందరికీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గాజువాక జోనల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో 'మహిళల సాధికారత, సమాజ నిర్మాణంలో వారి కీలక పాత్ర'పై మాట్లాడారు. మహిళల అభివృద్ధి, సమాన అవకాశాలు, అన్ని రంగాలలో వారి ప్రగతికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా నాయకులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతకు పునాది వేసింది టీడీపీ

మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, విద్యా- ఉద్యోగాల్లో అవకాశాలు పెంచడంవంటి చారిత్రక నిర్ణయాలతో మహిళా సాధికారతకు పునాది వేసింది తెలుగుదేశం పార్టీయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తీసుకున్న నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పల్లా అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా ప్రతి నెల మహిళలు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు.

### మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

మహిళలపై దాడులు జరిగితే వెంటనే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలను అమలు చేస్తున్నామని పల్లా తెలిపారు. మహిళల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్వాడీ సిబ్బందికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ వారి సంక్షేమానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో జే-బ్రాండ్ మద్యం విధానంతో మహిళల జీవితాలను తీవ్రంగా దెబ్బతీశారని పల్లా విమర్శించారు. కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా కష్టాల్లోకి నెట్టిన ఆ విధానాలు మహిళలకు పెనుభారమైందని అన్నారు.

### అన్ని రంగాల్లో మహిళలకు ప్రోత్సాహం


విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పల్లా తెలిపారు. మహిళలు స్వావలంబనతో ఎదిగి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతే సమాజ ప్రగతికి పునాది అని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# మిల్లెట్ కార్టులు, ఎగ్ కార్టులు, ఫార్మ్ బజార్ వ్యాన్ల పంపిణీ

అమరావతి (చైతన్య రథం) అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. వివిధ రంగాల్లో శిక్షణ పొందిన డ్వాక్రా మహిళలకు మిల్లెట్ కార్టులు, ఎగ్ కార్టులు, ఫార్మ్ బజార్ వ్యాన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు.



- ముగ్గురు మహిళలకు మిల్లెట్ కార్టులు, ఐదుగురు మహిళలకు ఎగ్ కార్టులు, ఒకరికి ఫార్మ్‌బజార్ వ్యాన్ పంపిణీ
- మిల్లెట్ ప్రమోషన్‌లో భాగంగా మిల్లెట్ కార్టుల పంపిణీ చేపట్టిన ప్రభుత్వం.
- దాదాపు 250మందికి పైగా డ్వాక్రా మహిళలకు మిల్లెట్ ప్రాసెసింగ్, ఫుడ్ సేఫ్టీ, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ.
- ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మిల్లెట్ కేఫ్‌లను ఏర్పాటు చేసిన 61మంది మహిళలు.
- మిల్లెట్ కేఫ్‌ల ద్వారా మిల్లెట్ దోశ, ఇడ్లీ, రాగి మాల్ట్‌వంటి అమ్మకాలు చేపడుతున్న మహిళలు.
- మరో 60మంది మహిళలను గుర్తించి, వారికి శిక్షణ, అవసరమైన ఎక్విప్మెంట్ ఇచ్చేలా ప్రణాళిక.
- నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారంతో ఎగ్ కార్టుల ప్రాజెక్టు అమలు.
- ఇప్పటికే 250 ఎగ్ కార్ట్‌లను గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు ఉచితంగా పంపిణీ.
- మొబైల్ ఎగ్ కార్టుతోపాటు పాత్రలు, స్టోరేజ్ వసతి, బ్రాండింగ్ మెటీరియల్స్ లబ్దిదారులకు అందజేత.
- రెండోదశలో 500 ఎగ్ కార్ట్‌లను పంపిణీ చేసేలా ప్రణాళికలు.
- రైతులకు -వినియోగదారులకు మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అనుసంధానం చేసేలా ఫార్మ్ బజార్ వ్యాన్లు.
- ప్రస్తుతం రాష్ట్టంలోని వివిధ ప్రాంతాల్లో 4 ఫార్మ్ బజార్ వ్యాన్లను రన్ చేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలు.
- రైతులకు 15-25శాతంమేర ఆదాయం పెరుగుదల, వినియోగదారులకు 10 -20శాతం మేర తక్కువ ధరకే తాజా కూరగాయలు లభించేలా ఉపకరిస్తున్న ఫార్మ్ బజార్ వ్యాన్లు.
- భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా 200 ఫార్మ్ బజార్ వ్యాన్లను రన్ చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిన సెర్ప్.



# టీడీపీ హయాంలోనే మహిళా సంక్షేమం

**◆ఆస్తిలో సమానహక్కు కల్పించింది ఎన్టీఆర్ ◆వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి(చైతన్యరథం): మానవ జాతి మనుగడకు ప్రాణం పోసే స్త్రీలు సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింతగా రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మహిళలు స్వతం త్ర్యంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే సమాజం నిజమైన అభివృ ద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గతంలో మహిళలకు సరైన ప్రాధా న్యత లేకపోయినా..స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుంచి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేష న్లు అమలు చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా రని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మహిళా సంక్షేమానికి కొత్త దిశలు తెరుచుకున్నాయని, మహిళల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రం లో ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంత రిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో తమ ప్రతిభను చాటు కుంటూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. 1996 నుంచి డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళల అభ్యున్నతికి ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు రూ.328 కోట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలవుతోందని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. పలువురు లబ్ధిదారులకు సబ్సిడీపై ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తికి కూటమి ప్రభుత్వం వెన్నుదన్ను



**◆ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**◆ సమాచార మంత్రి కొలుసు పార్థసారథి**

**◆ నూజివీడులో మహిళా దినోత్సవ వేడుకలు**

నూజివీడు(చైతన్యరథం): చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లకు ప్రభు త్వం కట్టుబడి ఉందని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికాభి వృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్ష మంది మహిళలనుపారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా సంఘాల ద్వారా రూ.38వేల కోట్ల రుణాలు అందిం చామని, తల్లికి వందనం పథకం ద్వారా 67.20 లక్షల తల్లులకు రూ.10,090 కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 1.08కోట్ల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని, మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి పొడి, మునగాక పొడి పరిశ్రమలను మహి ళలకు ప్రోత్సాహకంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల స్టాల్స్‌ను పరిశీలించి మహిళలను అభినం దించారు. వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను సన్మానించారు. ఈ సందర్భం గా 286 స్వయం సహాయక సంఘాలకు సుమారు రూ.36కోట్ల రుణాలు, 31మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

# పోలీసు శాఖకు మల్లేశ్వరి ఆదర్శం



**◆ రిటైర్ ఎస్సై సేవలు అభినందనీయం**

**◆ హోంమంత్రి వంగలపూడి అనిత**

**◆ మహిళా దినోత్సవాన ఇంటికి వెళ్లి అభినందన**

విజయవాడ(చైతన్యరథం): సిటీ మహిళా ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల రిటైర్ అయిన మల్లేశ్వరి సేవల ను అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత ప్రశంసించారు. స్వయంగా ఆమె నివాసా నికి వెళ్లి మల్లేశ్వరిని అభినందించారు. మల్లేశ్వరి భర్త కూడా పోలీస్ శాఖలోనే సేవలం దిస్తూ 2024 ఎన్నికల సమ యంలో విధులు నిర్వహించే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాద కరమని పేర్కొన్నారు. ఆ వ్యక్తిగత విషాదాన్ని అధిగమించి మల్లేశ్వరి మరింత సంకల్పం తో ప్రజలకు సేవచేయడం అభినం దనీ యమని ప్రశంసించారు. తన ఆసక్తితో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అందే కాంపెన్సేషన్ విభాగంలో చేరి అనేక కుటుంబాలకు త్వరితగతిన పరిహారం అందేలా మల్లేశ్వరి అపారమైన కృషి చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా వెంటనే నష్టపరిహారం అందేలా ఆమె నిరంతరం సేవలు అందిం చారని కొనియాడారు. ఆమె కృషి వల్లే ఏపీ పోలీస్ కాంపెన్సేషన్ విభాగం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేశ్వరి కుటుం బసభ్యులను స్వయంగా కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. పోలీస్ శాఖకు మల్లేశ్వరి ఒక ఆదర్శమని, ఇలాంటి సేవాభావం గల వ్యక్తులు పోలీస్ శాఖకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# రైతులకు మెరుగైన సౌకర్యాలు

**◆ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**◆ పుంగనూరు యార్డ్‌లో అభివృద్ధి పనులు**


పుంగనూరు(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డ్‌లో రూ.59 లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పుంగ నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ మంత్రి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి ద్వారా రైతులు తమ పంటలను సులభంగా విక్రయిం చుకునే వాతా వరణం కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొ న్నారు.



# బీజేపీ కార్యాలయంలో మహిళా దినోత్సవం పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



విజయవాడ(చైతన్యరథం): మహిళలకు పెద్దపీట వేసిన ఏకై క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని రాష్ట్ర అధ్య క్షుడు మాధవ్ పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్,రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు,అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు. పారిశుధ్య మహిళా కార్మికులను సన్మానించి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ మాతృత్వం లేకుంటే సృష్టి లేదు..మహిళలకు హక్కులు, చట్టాలు కల్పించిన సమాజం మనది. మహి ళలు పురుషులు కన్నా రెండు అడుగులు ఎక్కువే. స్త్రీలకు మూడు గుణాలు ఉంటా యి. అందుకే మహిళలు స్పెషల్.. స్త్రీ అనే అక్షరం లోనే మహిళకు కిరీటం ఉంది.. భూమిని కుడా భారతమాత అంటాం. వంద తప్పులను చేసిన మహిళను ఒక పువ్వుతో కొట్టినా తప్పు అవు తుంది. మహిళకు గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకు వెళుతున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుంది. స్త్రీని కాపాడే బాధ్యత సమాజం లోని పురుషులది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మజ, మహిళా రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, చిగురుపాటి లక్ష్మి, శిరీష, స్వరూప,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. పనతల సురేష్ ఆధ్వర్యంలో చీరలు, మెమోంటోలు అందజేశారు. మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, వల్లూరు గంగాధర్ పాల్గొన్నారు.

# మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి

## అన్నిరంగాల్లో సమాన అవకాశాలు లక్ష్యం - మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్

నంద్యాల(చైతన్యరథం): మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీ య రంగాల్లో ముందుకురావడమే సమాజ పురోగతికి పునాది అని జిల్లా మంత్రులు ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం మునిసిపల్ టౌన్ హాలులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్నారు.

విద్య లేనివాడు ప్రపంచంలో అవకాశాలను సద్వినియోగం చేసు కోలేడని, ప్రతి కుటుంబం పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని, గ్రామీణ



ప్రాంతాల్లో మహిళల చదువును ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని మహిళలకు శు భాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళ లకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన చారిత్రక నిర్ణయం తీసుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళల ఆర్థికాభి వృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి లీలావతి, మున్సిపల్ కమిషనర్ శేషన్న,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, మెప్మా పీడీ వెంకట దాసు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

## నేడు డోన్‌కు చంద్రబాబు

**రైతులకు పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం**

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. డోన్ నియోజకవర్గం కొత్తబురుజు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.20 గంటలకు కొత్తబురుజు గ్రామానికి చేరుకుంటారు.

11.35 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసి ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 2.05 గంటలకు స్థానిక రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చటిస్తారు. అనంతరం 2.40కి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 05.40 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు.

## స్త్రీ లేనిదే సృష్టి లేదు

- నింగినుంచి నేల వరకు మహిళా సాధికారత
- హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీతో ప్రత్యేక గుర్తింపు
- స్త్రీ మూర్తి ప్రత్యేకతను కొనియాడిన మంత్రి సుభాష్




రామచంద్రపురం(చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్ర పురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సారథ్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా మహి ళల్లో గర్భాశయ క్యాన్సర్‌పట్ల అవగాహన కల్పిస్తూ.. అవ గాహన ర్యాలీనిర్వహించారు. ర్యాలీ పెద్దఎత్తున సాగింది. అనంతరం టౌన్ హాల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ "స్త్రీ లేనిదే సృష్టి లేదు" అని వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతిలో స్త్రీస్థానం ఎంతో గొప్పదని గుర్తుచేశారు. కుటుంబాన్ని ఓర్పు, సహనంతో ముందుకు నడిపించే శక్తి మహిళల దేనని ప్రశంసించారు. అన్ని రంగాల్లో మహిళలు పురు షులతో పోటీ పడుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబునిచ్చారు.

మహిళలు గర్భాశయ క్యాన్సర్‌పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. మహిళల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా అంది స్తున్నట్టు తెలిపారు. మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయ న్నారు. నియోజకవర్గంలో మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు. సమాజంపట్ల బాధ్యతతో సత్య వాసంశెట్టి ఫౌండేషన్ పలు శిక్షణా కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి గత 14 నెలల్లో 7000 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం స్థానిక మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా ఉద్యోగమేళా నిర్వహించారు.

### మహిళలకు రుణాలు - వ్యాపార అవకాశాలు

ముఖ్యంగా మహిళలకు ఎస్సీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేయిస్తున్నామని చెప్పారు. పట్టణంలోని పాతబస్టాండ్‌సమీపంలో 60షాపులు నిర్మిం చి మహిళలకు కేటాయిస్తామని ప్రకటించారు. మహిళల ఆర్థికస్వయం అభివృద్ధిలక్ష్యంగా ప్రతి ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రూ.11.5కోట్లతో ద్రాక్షా రామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మించి మహిళల జీవనోపాధికి కృషి చేస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆస్తిహక్కు, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహంవంటి కార్యక్ర మాలు అమలు చేస్తున్నామని మంత్రి సుభాష్ వివరిం చారు. తల్లి, చెల్లిని ఇంటినుంచి వెళ్లగొట్టిన జగన్‌కి మహిళల విలువ ఎలా తెలుస్తుందని మంత్రి సభాష్ నిలదీశారు. మహిళల పట్ల అభ్యంతరకరంగా మాట్లాడితే సొంత పార్టీ వారైనా కఠి నంగాశిక్షించే క్రమశిక్షణగల సీఎం చంద్రబాబు రాష్ట్ర మహిళకు పెద్ద భరోసా అని మంత్రి వ్యాఖ్యానించారు.

### మహిళలకు సన్మానం

అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సుష్మ ఆదిత్యతోపాటు పలువురు మహిళలను మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్య ఆధ్వర్యంలో సన్మానించారు.అంతకు ముం దు మహిళలకు పోషకాహార అల్పాహారంఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ వరహాలక్ష్మి, ఎన్.వసంత, ఎస్.కుమారి, ఏజ్యోతి తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున మహిళలు హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ వల్లే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు


**మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి(చైతన్యరథం): సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం క్యాంపు కార్యాల యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడికి విచ్చేసిన తెలుగు మహిళలకు స్వయంగా కేకు తినిపించి వారిని అభినందించారు. మహిళలు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళల సాధికారత, విద్యా-ఉపాధి అవకాశాల పెంపునకు కూటమి ప్రభుత్వం కట్టబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు పేదలకు రూ.1,000 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ జరిగింది. 103 మంది లబ్ధిదారులకు అందజే శారు. మరో 15 మందికి ఎల్‌ఓసీ పత్రాలను పంపిణీ చేశారు.



# ఇంద్రకీలాద్రిపై ముగిసిన కుంభాభిషేకం



- భక్త జనసంద్రంతో కిక్కిరిసిన దుర్గగుడి
- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విజయవాడ(చైతన్యరథం): ఇంద్రకీలాద్రిలో వేంచేసి ఉన్న దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కుంభాభిషేకం మహోత్సవ కార్యక్ర మం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. విశ్వ వసునామ సంవత్సర పాల్గొన బహుళ పంచమి ఆదివారం ఉదయం 9:34 కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయంలో కుంభాభిషేక కార్యక్ర మం జరిగింది. కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి కరకమలములతో కనకదుర్గ అమ్మ వారి ప్రధాన ఆలయ శిఖర విమాన గోపురమునకు అభిమం త్రించిన అనేక పుష్కర మహా జీవనదుల సముద్రోదకములతో కుంభాభిషేక కార్యక్రమం నిర్వహించారు. మహా కుంభాభిషేక కార్యక్రమంలో కంచి కామకోటి పీఠాధిపతులతో కలిసి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ మహా కుంభాభిషేకం అంగ రంగ వైభవంగా జరిగింది. కంచి పీఠాధిపతి వారి ఆశీస్సులతో కార్యక్రమం ఘనంగా నిర్వహించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువ నాయకుడు లోకేష్ ఆశీస్సులు ఎప్పుడు రాష్ట్ర ప్రజలపై ఉంటాయి. వేలాది మంది భక్తులు మహా కుంభాభిషేకం పాల్గొనడం సంతోషంగా ఉంది. భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకుని అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహా కుంభాభిషేకం రోజున లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఆకతాయిలు అమ్మవారి పూజ జరిగే సమయంలో ఫొటోలు. వీడియోలు తీశారు. వాటిని సర్కులేషన్ చేస్తే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త



- స్త్రీ సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి(చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మహిళా శక్తిగా ఎదిగిన ప్రతి ఒక్క మహిళకు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు అనిత, సవిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్‌కుమార్, ఇతర ప్రజా ప్రతి నిధులు, గుంటూరు జిల్లా కలెక్టర్ అన్సారియాలతో కలిసి వేడుక ల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికా రత శక్తిని పెంచే విధంగా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేడు నవ్యాంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరూ తమ కాళ్ల మీద తమ నిలబడేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. మహిళలకు వెన్నుదన్నుగా నిలిచిన నాయకులు సీఎం చంద్రబాబు అని అభివర్ణించారు. సెర్ప్, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు ప్రభు త్వం ఇచ్చిన రుణాలతో పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన మహిళల ఆడియో-వీడియో ప్రదర్శనను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిల కించారు. ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాల న్నది సీఎం చంద్రబాబు ఆశయం. 2024-25లో ఇప్పటికే లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాం. 2026-27 నాటికి ఈ సంఖ్యను 5 లక్షలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.38 వేల కోట్ల భారీ ఆర్థిక సహకా రాన్ని అందించింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు కుంటే అంతమందికి ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నాం. పేద మహిళల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తు న్నాం. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చిన్న వ్యాపారులకు, సాధారణ మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తోందని వివరించారు. వచ్చే ఎన్నికల నాటికి సగం మంది మహిళలు రాజకీయ పదవులను పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

# నందవరంలో జ్యోతి మహోత్సవ ఏర్పాట్లు

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష
- భక్తులకు వసతులు కల్పించాలని ఆదేశం



బనగానపల్లె(చైతన్యరథం): నందవరం చౌడేశ్వరి దేవి అమ్మ వారి ఆలయంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని జ్యోతి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 19 నుంచి 25 వరకు నిర్వహించినున్న జ్యోతి మహోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్షించారు. ముందుగా ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ నాగార్జునరెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి జ్యోతిమహోత్సవ కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సామాన్య భక్తుల కు అమ్మవారి దర్శనం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జ్యోతి మహోత్సవం రద్దీ నేపథ్యంలో అదనపు ఆర్టీసీ సర్వీసులను నడపాలని చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేసవి ప్రారంభమైన క్రమంలో భక్తులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా పెద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పారిశుద్ధ్యం, ఆరోగ్య, పోలీసు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు జ్యోతి మహోత్సవం వేళ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి డోలా సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



కొండపి(చైతన్యరథం): తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమక్షంలో పలు వైసీపీ కుటుంబాలు ఆ పార్టీ వీడి టీడీపీలో చేరాయి. మర్రిపూడి మండలం చిమట గ్రామానికి చెందిన 14 ఎస్సీ కుటుంబాల వారు పార్టీలో చేరగా పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నారు.

దళితులను లోక్‌సభ, శాసనసభ స్పీకర్లుగా చేసిన ఘనత టీడీపీది. దళితులను చంపి డోర్ డెలివరీ లు, శిరో ముండనాలు చేసిన నీచ చరిత్ర వైసీపీది. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం. నేడు కూటమి 19 నెలల పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు.

# పాలకొల్లులో మహిళా దినోత్సవ వేడుకలు

## 300 మందికి ఘనంగా సన్మానం - పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు(చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సేవా, రాజకీయ, వివిధ రంగాల్లో విశేష కృషిచేస్తున్న 300మందికి పైగా మహిళలను ఘనంగా సన్మానించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మహిళ అంటే అబల అనే నానుడు నుంచి నేడు కూటమి ప్రభుత్వంలో శక్తికి ప్రతిరూపంగా మహి ళలు ఉన్నారు. మహిళ కేవలం ఇంటిలో మాత్రమే కాదు. దేశ అభివృద్ధి కూడా బలమైన ఆధారం. ఆకాశంలో సగం మహిళలు భగవంతుడిస్తే.. అవకాశాలలో సగం మహిళలకు చంద్రబాబు ఇస్తున్నారు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా దేశ చరిత్రలో మొదటగా రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది. డ్వాక్రా, మెప్మా సంఘాలు వచ్చాకే మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. సమాజం లో మహిళల గౌరవాన్ని పెంచేలా మహిళల స్వయం ఉపాధి, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# మహిళల రక్షణ, భద్రతకు పెద్దపీట

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

**ఒంగోలులో ఘనంగా వేడుకలు**

ఒంగోలు(చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాసాధికారత,సంక్షేమానికి కూటమిప్రభుత్వం కృషిచేస్తుందని వివరించారు. మహిళల రక్షణ, భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీటవేస్తోంది.మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు దేశం లోనే అత్యంత సురక్షిత నగరంగా విశాఖ నగరం నిలవడం రాష్ట్రానికి గర్వకారణం.చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు పెంపుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషిచేస్తోంది. మహిళలను పారిశ్రా మికవేత్తలు గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వారికి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు పాలనతోనే సాధ్యమని వివరించారు.









# మహిళల ప్రేరణతోనే లోక్‌సభలో అడుగుపెట్టా!

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రణస్థలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనే మాటకు తానే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉండటానికి ఐదుగురు మహిళల ప్రేరణ, సహకారం కారణమని తెలిపారు. తన తల్లి, తన భార్య, తన రాజకీయ గురువు కావలి ప్రతిభా భారతి , మెట్టవలస హై స్కూల్ సైన్స్ టీచర్ సత్యవతి మేడం, తన కుమార్తె నిఖిల నాయుడు ఈ ఐదుగురు మహిళలు తన జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించారని అన్నారు.

అలాగే గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా విజయనగరం పార్లమెంట్ పరిధిలో ప్రకటించిన కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని నిజం చేస్తూ ముగ్గురు ఆడబిడ్డలకు జన్మనిచ్చిన కుటుంబాన్ని సత్కరించి నిఖిల కలిశెట్టి విద్య వైద్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు చెక్కును ఎంపీ, ట్రస్ట్ చైర్ పర్సన్ ప్రభ నాయుడు, అందజేశారు. అలాగే ఇద్దరు ఆడబిడ్డలు, ఒక మగ బిడ్డ కలిగిన దంపతులకు ఆవు, దూడను నిఖిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేస్తామని ప్రకటించి ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా ప్రతినిధులు ,అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఐదుగురు మహిళా ప్రముఖులను సన్మానించిన ఎమ్మెల్యే గజపతిరాజు

విజయనగరం, (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న మహిళలను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సన్మానించారు. సన్మానం అందుకున్నవారిలో ముద్దాడ శ్రావణి (డాక్టర్), గిన్ని శిరీష (సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్), లెక్కల శృతి (వెటర్నరీ డాక్టర్), శకుంతల (ఆర్టీసీ కండక్టర్), రాధిక రాణి (సామజిక కార్యకర్త), ఆబోతుల పుష్ప (యోగా టీచర్) ఉన్నారు.








## చంద్రబాబు ముఖ్యమంత్రయ్యారని మొక్కు తీర్చుకోవడానికి

# విశాఖ నుంచి తిరుమలకు టీడీపీ నేత పాదయాత్ర

విశాఖఉత్తరం (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పాదయాత్రగా తిరుమల వెళ్తానని మొక్కుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన వెంకటేశ్వర రావు ఆదివారం ఉదయం శ్రీకారం చుట్టారు. సంపత్ వినాయక గుడి వద్ద నుండి బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొన్న వెంకటేశ్వర రావుకు ఘనంగా స్వాగతం పలికి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరాం నాయకులు సత్కరించి పార్టీ కార్యాలయం కింద వరకు వెళ్లి సాగనంపారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ వెంకటేశ్వరావుచంద్రబాబు నాయుడు సీయం అయితే తిరుమలకు నడచి వెళ్తానని మొక్కుకొని వెళ్తునఆయనకు దేవుడు ఆయురోగ్యాలు ఆ దేవుడు ప్రసాదించాలని కోరి ప్రార్థిస్తున్నానని అన్నారు. విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్రపార్టీ కార్యదర్శి తోటరత్నం, పైలా ముత్యాల నాయుడు, సర్వసిద్ధి అనంతలక్ష్మి, గొంప ధర్మ, కుట్టా కార్తీక్, బమ్మిడి ఉమ, ఈతలపాక సుజాత కేదారి లక్ష్మి, బోయి రమాదేవి, గనగళ్ళ సత్య, బొడ్డేపల్లి లలిత, పీవీ వసంతరావు, వాసుపల్లి రాజు, దవల విజయ్ కుమారి, ప్రమీల రావు, సౌజన్య, హరిత, హేమ, వై ఆదిలక్ష్మి, అప్పల నరసింహమ్మ, తదితరులు పాల్గొన్నారు



# ఆముదాలవలసలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఆమదాలవలస(చైతన్యరథం): పట్టణంలో శారదా కళ్యాణ మండపం ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా "మహిళా శక్తిని గుర్తించి, గౌరవించిన ఈ రోజు సందర్భంగా మీ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ" శుభాకాంక్షల తెలిపారు. మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారన్నది ఒక గొప్ప సత్యం అన్నారు. "పురుషుడు ఒక కుటుంబాన్ని నిలబెడతాడు... కానీ మహిళ ఒక సమాజాన్ని నిర్మిస్తుంది." మన చరిత్ర చూస్తే రాణి లక్ష్మి బాయ్ నుండి సునీతా విలియమ్స్ వరకు కూడా మహిళల గొప్పతనం మనకు స్పష్టంగా తెలుస్తుంది. స్వాతంత్ర్య పోరాటం నుంచి ఇప్పటి వరకు అనేక మంది మహిళలు సమాజానికి మార్గదర్శకులు అయ్యారన్నారు. ఇప్పుడు మన దేశంలో మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతున్నారన్నారు.

విద్యలో, వైద్యరంగంలో, రాజకీయాల్లో, క్రీడల్లో, అంతరిక్షంలో కూడా కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ లాంటి వారు చరిత్ర పుటల్లో నిలిచారు. ఒకప్పుడు మహిళలకు అవకాశాలు తక్కువగా ఉండేవి...కానీ ఈ రోజు పరిస్థితి మారింది. "మహిళకు అవకాశం ఇస్తే ఆమె సాధించలేనిది ఏదీ లేదు". మహిళ జన్మనివ్వటమే కాదు జగత్తునే నడిపించగలమని నిరూపిస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ మగాళ్లకు ఏమాత్రం తీసుపోకుండా సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రప్రథమంగా మహిళలకు ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ ను అమలులోకి తీసుకువచ్చింది చంద్రబాబు అని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటుందన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని కోటం ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేఖర్ అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలకు సిసి మరియు బీటీ రోడ్లను నిర్మిస్తూ ప్రజల ఇక్కట్లను తీరుస్తున్నారని శేషు అన్నారు ఈరోజు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఎంపీ పుట్ట మహేష్ కుమార్ల సహకారంతో విడుదల చేసిన నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన శేషు అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు కోటను ప్రభుత్వం రాకముందు గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడ ఒక రోడ్డు నిర్మాణం చేసిన దాఖలాలు లేవని కానీ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ నారా లోకేష్ ఆలోచన ప్రధానమంత్రి మోడీ సహకారంతో గ్రామ గ్రామాన సిసి రోడ్లను బీటీ రోడ్లను నిర్మిస్తున్నారని అదేవిధంగా ప్రధాన రహదారులను కూడా నిర్మించి ప్రజలు ఐదు సంవత్సరాలు పడిన ఇబ్బందులకు ఫులిస్టాప్ పెడుతున్నారని శేషు అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఎంపీ మహేష్ కుమార్ వీరిరువురి సహకారంతో చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు ఆర్థికంగా ఎంత భారమైన ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు ఇవ్వడం మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వటం అదేవిధంగా ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టటం ఈ ప్రభుత్వానికి అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రజల పట్ల ఉండే ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. గ్రామ అధ్యక్షుడు ఎలికే వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి తడికల దావీదు, యూనిట్ ఇంచార్జ్ దంసల్లి ఆంజనేయులు, బూత్ ఇంచార్జ్ వీరమల్ల పోసి బాబు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పిడి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్బంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బెందాలం అశోకబాబు అధికారులు, మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు, కౌన్సెలర్స్, ఇంచార్జి కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ప్రపంచ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం (చైతన్యరథం): ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఆయన నూతన గృహం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన పలు ముఖ్య కార్యక్రమాలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు ఆర్థిక భద్రత కల్పించే పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా అమలు చేస్తోందని తెలిపారు. అలాగే మహిళలకు సన్మానం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ఎమ్మెల్యే గౌరవించి సన్మానించారు. అదేవిధంగా సుమారు నాలుగు వేల మంది మహిళలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..



# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దుగ్గిరాల (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దెందులూరు నియోజకవర్గం మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా డీఆర్డీఏ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెదవేగి మండలం దుగ్గిరాలలోని జీకే కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గ పరిధిలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్కరించి మెమెంటోలను అందజేశారు.. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రాంగణంలో మహిళల ఉత్పాదకాలకు సంబంధించిన పలు స్టాల్స్ ను సందర్శించారు. అదేవిధంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ద్వారా సబ్సిడీపై అందజేసిన ఫాస్ట్ ఫుడ్ కౌంటర్లను కూడా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రతి ఒక్క వ్యక్తి జీవితంలో సూర్యోదయం నుంచి రాత్రి నిద్రించే వరకు మహిళ పాత్ర లేకుండా ఏ వ్యక్తి జీవితంలో కూడా మనుగడ లేదని స్పష్టం చేశారు, మనకు జన్మనిచ్చిన తల్లిగా, మనం ఇంటికి వెళితే అన్నం పెట్టే తల్లి చెల్లి భార్య కూతురు రూపంలో ఎవరైనా సరే ఒక మహిళ మనల్ని ఆదరిస్తుందని, మహిళల ఆర్థిక సమగ్ర అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించి ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి హక్కు కల్పించి వారికి ఆర్థిక రక్షణ కల్పించారన్నారు. ఎంతో మంది మహిళలు సర్పంచులుగా చైర్మన్లుగా వివిధ హోదాల్లో పదవులను అధిరోహిస్తున్నారు అంటే అందుకు 33శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తీసుకువచ్చి దోహదపడిన మహనీయుడుగా ఎన్టీ రామారావు చేసిన సేవలను ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. ప్రతి మనిషికి తన తల్లి దైవంతో సమానమని, ఒక కుటుంబ యజమాని తప్పటడుగులు వేస్తుంటే అటువంటి భర్తను సైతం భరిస్తూ కుటుంబాన్ని తిరిగి పైకి తీసుకురావడానికి ఆ ఇంటి మహిళ చేసే కృషి ఎనలేనిదని అన్నారు.. దెందులూరు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి మహిళకు అన్ని విధాల కోటమీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో ముగ్గురు తాసిల్దార్లు మహిళలే కావడం వారికి తానిచ్చే గౌరవానికి ప్రతీకని తెలిపారు. గతంలో సైతం తాను ఏ మహిళా ప్రభుత్వ అధికారులతో సైతం దురుసుగా ప్రవర్తించలేదని కేవలం కొందరు సృష్టించిన అబూత కల్పనాల వల్ల తనపై అసత్య ప్రచారం జరిగిందని , ఎమ్మార్వో వనజాక్షి విషయంలో ఆమెపై తాను ఏనాడు దురుసుగా ప్రవర్తించలేదని, ఈ వాస్తవం విజయరాయికి సంబంధించిన డ్వాక్రా మహిళలందరికీ కూడా తెలుసని, మరోసారి ఎంతో పవిత్రమైన మహిళా దినోత్సవ సందర్భంగా తాను ఈ అంశాన్ని స్పష్టం చేసి చెప్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి అనుగుణంగా గత ఏడాదిలో సుమారు లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తూ కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని తెలిపారు. పలు సంఘాల ద్వారా మహిళలకు 38వేల కోట్ల రూపాయలను ఆర్థిక రుణాల ద్వారా అందించి వారి ఆర్థిక ప్రగతికి దోహదపడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక సమగ్ర అభివృద్ధికి అన్ని విధాల అండగా నిలుస్తూ వారికి సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని హామీలను అమలు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సతవిధాల కృషి చేస్తుందని, గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో భర్తను కోల్పోయి ఫించన్ ద్వారా ఇంటికి వచ్చే ఆదాయ మార్గాన్ని కూడా కోల్పోయి ఎంతో మంది మహిళలు తీవ్ర ఇబ్బందులు పాలైన కనీసం గత ప్రభుత్వాలు వాళ్ళని పట్టించుకున్న దాఖలాలు లేవని, అయితే కుటుంబ ప్రభుత్వం ఆధ్వర్యంలో పింఛన్ పొందుతున్న ఏ భర్త అయినా సరే మరణిస్తే సత్వరమే ఆ పింఛను స్పౌజ్ ఫించను కేటగిరీలో వారికి అందించడం జరుగుతుందని, ఇందుకోసం ఏ రాజకీయ నాయకుల సిఫార్సులు అవసరం లేకుండా నేరుగా వారిని లబ్ధిదారిగా గుర్తించి వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గారపాటి రామసీత, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, దెందులూరు ఎమ్మార్వో బత్తిన సుమతి, ఏలూరు జిల్లా పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి గుడిపూడి రేవతి, టిడిపి పార్లమెంట్ నాయకురాలు వడ్డీ వాసవి దేవి సహా పలువురు మహిళా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మహిళా అధికారులు, మహిళా సిబ్బంది, మహిళా నాయకులు, డ్వాక్రా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం : ప్రత్తిపాటి

## చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమిప్రభుత్వం తీసుకొచ్చే లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర ఆదాయం పెరిగి.. స్త్రీ శిశు సంక్షేమం రెట్టింపవుతుందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని భవిష్యత్ లో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి విరివిగా వినియోగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి స్పష్టంచేశారు. స్వయం సహాయకసంఘాల ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఏ.ఎమ్.జీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 22.33 కోట్ల విలువైన స్వయం సహాయక రుణాల నగదుచెక్కుల్ని 116 సంఘాలకు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి ఎస్.హెచ్.జీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం తర్వాత మీడియాతో మాట్లాడారు. 2025-26లో లక్షమంది మహిళల్ని పారిశ్రామికవేత్తల్ని చేయాలని, 2026-27 నాటికి ఆ సంఖ్యను 5 లక్షలకు పెంచాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ప్రత్తిపాటి తెలిపారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఏ విధంతా తాము తమను మెరుగుపరుచుకుంటే పారిశ్రామికవేత్తలుగా మారతామో సభ్యురాళ్లు ఆలోచించుకోవాలన్నారు. ప్రతి సభ్యురాలికి ప్రభుత్వ పథకాలు.. నిర్ణయాలపై సరైన అవగాహన ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పుచేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలు అవుతారు..చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు మహిళల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్ లో చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయనున్నారని ప్రత్తిపాటి చెప్పారు. స్థానిక సంస్థలకే పరిమితమైన మహిళా రిజర్వేషన్ ను కూటమిప్రభుత్వం చట్టసభలకు కూడా వర్తింపచేయనుందని, 2029 ఎన్నికల్లో ఇది తప్పకుండా అమలవుతుందని, డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్ర ప్రగతిలో స్త్రీలకు కూడా సరిసమాన ప్రాధాన్యత ఉందని, ఈ ప్రభుత్వం వచ్చాకే ఆడబిడ్డలకు నిజమైన స్వేచ్ఛా, ఆర్థిక స్వాతంత్ర్యం లభించాయన్నారు. డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 953 మంది యువతులకు కానిస్టేబుల్ ఇచ్చిందన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం బాగా పెరిగాయన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

నరసరావుపేట (చైతన్యరథం): ఏఆర్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. వివిధ రకాల ప్రదర్శన స్టాళ్లను జీవీ గారు స్వయంగా సందర్శించారు. సమాజంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రతిభావంతులైన మహిళలను మరియు స్వయం శక్తితో ఎదుగుతున్న మహిళామణులను ఆయన ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జీవీ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టర్ కృత్తిక శుక్లా, ఎస్పీ కృష్ణారావు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెనమలూరులో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ దంపతులు



పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గం పోరంకి తెదేపా కార్యాలయంలో బోడే హేమాప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు , మహిళకు ఆస్థి హక్కు కల్పించడం నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహిళకు ప్రత్యేక పథకాలు, తల్లికి వందనం,దీపం పథకం,డ్వాక్రా సంఘాల ఏర్పాటు, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా కృషి చేస్తున్నామన్నారు. 2024 ఎన్నికల సమయంలో నా కోసం నిలబడి అత్యదిక మెజారిటీ వచ్చేలా కృషి చేశారని, పెనమలూరు నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం కష్టపడతానని, తెలుగు మహిళలకు సోదరుడిగా అండగా ఉంటామని స్పష్టం చేశారు.



# మరింత విస్తృతంగా కేశినేని సేవలు

## ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ బాబు వెల్లడి

తిరువూరు (చైతన్యరథం): తిరువూరు తెలుగుదేశం పార్టీ, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో తిరువూరులో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తనయులు, యువ నేత కేశినేని వెంకట్ బాబు ఆదివారం ప్రారంభించారు. తిరువూరు పట్టణం మధిర రోడ్డు లోని ఆర్ సి ఎం చర్చి ఆవరణలో స్థానిక నాయకులతో కలసి వైద్య శిబిరం ప్రారంభించిన వెంకట్ బాబు వైద్య శిబిరంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ బాబు మాట్లాడుతూ... కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రాంతాలలో రానున్న కాలంలో మరింతగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రతి పది రోజులకు ఒక ప్రాంతంలో మెడికల్ క్యాంపు నిర్వహించేలా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. ఆంధ్ర ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో జరుగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులతో పాటుగా క్యాన్సర్, కంటి, కిడ్నీ, దంత, వినికిడి తదితర ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు జరుగుతాయని, ప్రజలంతా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) ఆదేశాలతో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలే కాకుండా మహిళలకు, యువతకు ఉపాధి కల్పన దిశగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ లేని విధంగా 1200 మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారనీ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎంపీ గా గెలిచిన తర్వాతే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండేళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాలు కేశినేని చిన్ని చేశారన్నారు. ఆంధ్ర ఆసుపత్రి కిడ్నీ మరియు హార్ట్ వైద్య నిపుణులు డాక్టర్ కామినేని అచ్యుత బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాళ్లూరి రామారావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కె హుస్సేన్, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సత్యవతి, తిరువూరు మండల పార్టీ అధ్యక్షులు దుబ్బాకు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ గద్దే వెంకటేశ్వరరావు, తిరువూరు అర్బన్ పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి కె.శివరామకృష్ణ , నడిం తిరువూరు పీఏసీసీ అధ్యక్షులు కంచి రఘు ప్రవీణ్, కౌన్సిలర్ ఎం.దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదాల హరిచరణ్ (కిట్టూ), తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు , బీసీ సెల్‌రాష్ట్ర నాయకులు కందిమళ్ల శేషగిరిరావు , వెంకటా చల దేవస్థానం చైర్మన్ పి.శ్రీను, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎన్.విజయ్, శివాలయం పాలక మండలి చైర్మన్ జంగాల మురళి , తెలుగు మహిళా సీనియర్ నాయకురాలు కె.రామకోటమ్మ, మైనార్టీ సెల్ నాయకులు ఎస్ కే హుస్సేన్, జనసేన నాయకులు లింగినేని సుధాకర్, రామిశెట్టి జగన్, పసుపులేటి రవీంద్ర , ఆర్‌సీఎం చర్చి పాస్టర్ రెవరెండ్ జంగము విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులకు ఘన సన్మానం

## పాల్గొన్న వీఎమ్మార్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

విశాఖపట్టణం (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీఎమ్మార్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కైలాసగిరి, తొట్లకొండ, టెన్నేటిపార్క్, హెల్త్ సెంట్రల్ పార్క్ తదితర ఉద్యానవనాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమనిషి జీవితంలో ప్రతినిత్యం తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ప్రతి మహిళ ఒక విశిష్టమైన స్థానం కలిగి ఉంటుందని, మరీ ప్రత్యేకంగా అదే మహిళ ఉద్యోగస్తురాలైతే నిత్యం ఎన్నో కష్ట, నష్టాలకు ఎదురొడ్డుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారన్నారు. మన పార్కులు ఇంత శుభ్రంగా, పచ్చదనంతో ఉన్నాయంటే ముఖ్య కారణం మీరేనని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అటువంటి మహిళామణులను సత్కరించుకోవడమన్నది చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## వేడుకల్లో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్




వింజమూరు (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వింజమూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరికీ హృదయపూర్వక అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక ప్రత్యేకమైన థీమ్‌తో ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఈ సంవత్సరం "గివ్ టు గైన్" అనే థీమ్‌తో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్థంభమని, మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలంగా ఉంటే సమాజం మరింత బలంగా మారుతుందని అన్నారు. సమాజం బలంగా ఉంటే దేశం మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదని ఆయన పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తూ అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ "తల్లికి వందనం" పథకం ద్వారా తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచీ ఒక మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వింజమూరులో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, అధికారులు మరియు మహిళా నాయకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ, సోదరీమణులందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహిళా సంక్షేమంలో ఏపీదే అగ్రస్థానం

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుభాకాంక్షలు తెలియ జేశారు. స్త్రీ లేకుండా సృష్టి లేదు, జీవం లేదు, ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తుచేసుకునే రోజు అని అన్నారు. మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆమె తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించి ఆత్మగౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. మహిళలను కుటుంబ పరిమితుల్లో మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చూడాలనే దూరదృష్టి గల నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అని ఐతీ. లక్ష్మీ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే మహిళా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. "తల్లికి వందనం" పథకం ద్వారా 67 లక్షల తల్లులకు రూ.10 వేల కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఎన్నికల హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడంతో ఇప్పటికే 45 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందినట్లు తెలిపారు. వంటింటి భారాన్ని తగ్గించేందుకు 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా సొసైటీ బ్యాక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య గారు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్యాంసన్ గారు, దర్శి ాపీజ చైర్మన్ దారం నాగవేణి, జణూా పరిమళ, దర్శి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీరామమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, మహిళా నాయకురాలులు కౌన్సిలర్ నారపుశెట్టి ధనలక్ష్మి, రాష్ట్ర టిడిపి మహిళా సభ్యురాలు శోభరణి, జనసేన దర్శి మండల పుప్పాల ధనలక్ష్మి, నాగమణి, అనూష, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, పోకూరి ధనలక్ష్మీ, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పుల్లల చెరువు సత్యనారాయణ, ఏపీఎం లు, డ్వాక్రా గ్రూపుల మహిళలు లు, నియోజకవర్గం లోని మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ మహిళా కార్యకర్తకు ఘన సన్మానం



నెల్లూరు సిటీ (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 47వ డివిజన్‌లో సీనియర్ టీడీపీ మహిళా కార్యకర్త కామనూరు వజ్రావతమ్మను టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత, 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గుప్తా పార్క్ సెంటర్‌లోని వజ్రావతమ్మ స్వగృహంలో శాలువా కప్పి, పూలమాల వేసి గౌరవించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు కుటుంబంతో పాటు రాజకీయ రంగంలోనూ కీలక పాత్ర పోషిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. 47వ డివిజన్‌లో మహిళల కృషి వల్లే టీడీపీ ఐదు సార్లు విజయం సాధించి మా కుటుంబానికి అండగా నిలిచారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్ నిర్వహించగా, సీనియర్ టీడీపీ నాయకులు వీరమల్లు చంద్ర, తిరువాయి రవీంద్ర, మోపూరు రవీంద్ర పాల్గొన్నారు.




# కనిగిరి రిజర్వాయర్ ఆధునీకీకరణకు సీఎం చంద్రబాబు సానుకూలం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి

కోవూరు నియోజకవర్గ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందయం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఒకప్పుడు పంట పండితే సంతోషించాలో లేక అమ్ముకోవడానికి పడాల్సిన కష్టాలు తలుచుకుని బాధపడాలో తెలియని పరిస్థితి ఉండేదని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాక ఆ వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని ఆమె వివరించారు. ఇప్పుడు రైతులు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదని 7337359375 నంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ధాన్య సేకరణ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. టెక్నికల్ సిబ్బంది నేరుగా కల్లాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారని, మిల్లర్ల అనవసరపు అభ్యంతరాలతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ ఏడాది గ్రేడ్-ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389, సాధారణ రకానికి 2 వేల 369 గిట్టుబాటు ధరను ప్రభుత్వం ఖరారు చేసిందని, ఇది అన్నదాతకు పెద్ద ఊరట అని ఆమె కొనియాడారు. రైతు కష్టానికి తగిన ఫలితం తక్షణమే అందాలన్నదే ప్రభుత్వ ప్రాధాన్యత అని అందుకే ధాన్యం సేకరించిన వెంటనే 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్' రశీదును అందిస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. గత రబీ సీజన్‌లో ధాన్యం డబ్బులతో పాటు హమాలీ కూలీలను కూడా 24 నుంచి 48 గంటల్లోపు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఈ పారదర్శకత గతంలో ఎన్నడూ లేదని ఆమె గుర్తు చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు 1967 టోల్ ఫ్రీ నంబర్‌తో కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రవేశపెట్టామని విత్తనం వేసే నాటి నుండి కోత కోసే వరకు రైతు అప్పు చేయకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాయితీపై ట్రాక్టర్లు, డ్రోన్లు వంటి ఆధునిక యంత్రాలను అందిస్తూ యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామని, యూరియా స్మార్ట్ కార్డుల విధానం ద్వారా ప్రతి సన్నకారు రైతుకు ఎరువులు అందేలా చూశామని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ఈసారి దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారని దీనికోసం ఇప్పటికే కలెక్టర్ మరియు సివిల్ సప్లై అధికారులతో చర్చించి 20 లక్షల గోనె సంచులను సిద్ధంగా ఉంచామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వివరించారు. నియోజకవర్గ రైతాంగం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనుల గురించి ముఖ్యమంత్రిని కలవగా ఆయన నిధుల విడుదలపై సానుకూలంగా స్పందించారని హర్షం ఆమె వ్యక్తం చేశారు. రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తమది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని ఆచరణలో నిరూపిస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి అనిత, సొసైటీ చైర్మెన్ నాగిరెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి కోవూరు, వేగూరు సర్పంచ్లు యాకసిరి విజయమ్మ, అమరావతమ్మ, టిడిపి రైతు సంఘ అధ్యక్షులు తుంగా సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే మహిళాభ్యుదయం సాధ్యం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): మహిళలు విమానాలు నడుపుతున్నారు.. ఐఏఎస్ లు, ఐపీఎస్ లుగా రాణిస్తున్నారు.. అయినా నేటికీ ఆడపిల్ల అంటే నిర్లక్ష్యం, వివక్ష సమాజంలో కనిపించడం బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరల స్టాల్స్ ను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళల్ని ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా సన్మానం చేశారు. అనంతరం ఆరు మండలాలకు సంబంధించిన 4107 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి రుణాల ద్వారా రూ284.53 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు ఈరోజు రాణించని రంగం అంటూ ఏదీ లేదన్నారు. ఇందులో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళా పక్షపాతిగా పనిచేస్తోందన్నారు. ఆరోజు ఎన్టీఆర్ ఆస్థిలో సమాన హక్కు కల్పించాలని, రాజకీయ అవకాశాలు కూడా మహిళలకు కల్పించింది ఎన్టీఆర్ అన్నారు. ఆ తర్వాత దానిని మరింత విస్తృతం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలను ప్రోత్సహిస్తూ డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. అప్పట్లో మహిళలు బ్యాంకులకు వెళ్తుంటే కించపరుస్తూ మాట్లాడిన మాటలు కూడా విన్నామని.. అయితే అన్ని అవరోధాలు దాటుకొని ఈరోజు కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నారన్నారు. ఒక కుటుంబాన్ని సమర్ధవంతంగా నడుపుతూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. మహిళలు తయారు చేస్తున్న వంటలు, వస్తువులు అమెరికాకు కూడా వెళు తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవ అన్నారు. ఒకప్పుడు తాను వంటింటికే పరిమితమైన మహిళనని.. కానీ పరిటాల రవీంద్ర చనిపోయిన తర్వాత రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. నామినేషన్ కు వెళ్లే సమయంలో ఏడు మందిని హత్య చేస్తే రక్తపు మరకల మీదుగానే వెళ్లాల్సిన పరిస్థితి చూశానన్నారు. ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహం వల్లనే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని... ఈ స్థాయిలో నిలబడ్డానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. స్త్రీ శక్తి ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, తల్లికి వందనం ద్వారా 15 వేల ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇప్పుడు తాజాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ విద్యాలక్ష్మీ, ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి, యానిమేటర్లకు ఉచిత స్మార్ట్‌ఫోన్లు పథకం అనే మూడు సరికొత్త పథకాలను ప్రారంభిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి కింద ఆడపిల్లల పెళ్లిలకు, ఉన్నత విద్యా కోసం కేవలం పావలా వడ్డీకే రూ.10 వేల నుండి రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. ఇక డ్వాక్రా సంఘాల నిర్వహణ, బుక్ కీపింగ్ వంటి వాటిని మరింత సులభం చేసేందుకు రూ.15వేల విలువైన సెల్ ఫోన్లను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నా.. నేటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందన్నారు. ఇటీవల కాలంలో తల్లిదండ్రులు చనిపోతే కొడుకులు అంత్యక్రియలకు కూడా రావడం లేదని.. ఇలాంటి సమయంలో కూతుళ్లే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారన్నారు. అయినప్పటికీ ఆడబిడ్డ అంటే వివక్ష చూపడం సరైంది కాదని.. ఈ విధానంలో మార్పు రావాలని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.



# కోనసీమలో పరిటాల పర్యటన

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు భారీ జనస్పందన కనిపించింది. రామచంద్రాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రీరామ్ హాజరు కాగా.. అక్కడి ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఇటీవల మార్కెట్ యార్డ్ నూతన కమిటీలో అక్కల రిష్వంత్ రాయ్ (రిషి)కి ఛైర్మన్ పదవి లభించింది. రిషి ఆహ్వానం మేరకు శ్రీరామ్ ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీరామ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇంటికి వెళ్లారు. అక్కడ మంత్రి ఆయనకు ఘన స్వాగతం పలికారు. శ్రీరామ్ ను చూసేందుకు అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మంత్రి నివాసంలో కాసేపు భేటి అనంతరం భారీ ర్యాలీతో ద్రాక్షారామంకు వెళ్లారు. మార్గమధ్యలో ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. భారీ జనసందోహం నడుమ మార్కెట్ యార్డ్ వరకు ఈ ప్రదర్శన సాగింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, మంత్రి సుభాష్ మాపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. మా జిల్లా అల్లుడు, నా తమ్ముడైన రిషికి పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ఒక తల్లికి బిడ్డపై ఎంత ప్రేమ ఉంటుందో.. రైతుకు నేలపై అంత ప్రేమ ఉంటుందన్నారు. రైతు కష్టానికి మనం సరైన ధర కల్పించలేకపోతే.. ఆ కష్టానికి విలువ ఉండదన్నారు. ఆ బాధ్యత నూతన మార్కెట్ కమిటీ సభ్యులపైనే ఉంటుందన్నారు. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ రైతు పక్షాన నిలబడాలని.. వారు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. మంత్రి సుభాష్ రిషిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి కోనసీమ ప్రాంతానికి వ్యవసాయ పరిస్థితులు చాలా భిన్నంగా ఉంటాయన్నారు. మా ప్రాంతంలో వర్షాలు రాక రైతులు నష్టపోతే.. ఇక్కడ వర్షాలు ఎక్కువై రైతులు నష్టపోతుంటారన్నారు. మా ప్రాంత వాసులు ఎప్పుడూ కోనసీమ తరహాలో పంటలు పండించాలని ఆశిస్తుంటారన్నారు. ఈ ప్రాంతంలో అక్వాకల్చర్ ఎక్కువగా ఉందని.. చేపల పెంపకం చూస్తే తమకు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. అయితే ఇటీవల కాలంలో యువత ఎక్కువగా సాఫ్ట్ వేర్, బిజినెస్ అంటూ వ్యవసాయానికి దూరమవుతున్నారన్నారు. అలాంటి వారిని వ్యవసాయంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు పండించిన పంటకు ఎప్పుడు బాగా ధరలు వస్తాయో అప్పుడే వారికి మరింత ఉత్సాహం ఉంటుందన్నారు. ఆ బాధ్యత మార్కెట్ కమిటీలు తీసుకోవాలన్నారు. మరోవైపు రైతులకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి ఆదుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉంటుందని శ్రీరామ్ సూచించారు..



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే  నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురము (చైతన్యరథం): అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుపెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా నేతలు, కార్యకర్తలుఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుమహిళల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు మహిళలకు అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారుమొదటి నుంచి తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతిఆరోజు ఎన్టీఆర్ గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారుమహిళా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు సుకొచ్చారుమహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించింది.. ీడీపీనేమంత్రి నారా లోకేష్ 65లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ద్వారా 15వేలు అందజేశారుడ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం లోనేగతంలో మహిళలపై ఎన్నో దారుణాలు జరిగాయిఅందుకే కూటమి ప్రభుత్వం ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా సీరియస్‌గా పరిగణిస్తోందిమహిళలకు రక్షణగా కూటమి ప్రభుత్వం ఉంటుందని  ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.






## ఇప్పటివరకు 52 వేల మందికి పైగా

# భారతీయుల తరలింపు

### గల్ఫ్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్న విదేశాంగ శాఖ

యూఏఈ: పశ్చిమ ఆసియా, గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను భారత ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. ముఖ్యంగా అక్కడ ట్రాన్సిట్‌లో లేదా స్వల్పకాలిక పర్యటనలో ఉండి ఇరుక్కుపోయిన భారతీయుల సంక్షేమాన్ని ప్రత్యేకంగా పరిగణిస్తుంది. ఆ ప్రాంతంలో ఉన్న భారతీయులు స్థానిక అధికారుల మార్గదర్శకాలను, భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ జారీ చేస్తున్న సూచనలను తప్పనిసరిగా అనుసరించాలి. గల్ఫ్ దేశాల్లోని ప్రతి రాయబార కార్యాలయం, కాన్సులేట్‌లు విపులమైన సూచనలు జారీ చేసి, ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితుల కారణంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు 24ఇ7 హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశాయి.

- ప్రభావితులైన వారితో పాటు వారి కుటుంబ సభ్యుల సమస్యలపై స్పందించేందుకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రత్యేక నియంత్రణ గదిని (Special Control Room) కూడా ఏర్పాటు చేసింది. అన్ని హెల్ప్‌లైన్‌ల పూర్తి వివరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.
- గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలోని గగనతలం కొంతవరకు తిరిగి ప్రారంభించబడిన నేపథ్యంలో, భారతీయ, విదేశీ ఎయిర్‌లైన్స్ వాణిజ్య విమానాలను,షెడ్యూల్ కాని ప్రత్యేక విమానాలను కూడా నడుపుతున్నాయి. ట్రాన్సిట్‌లో లేదా స్వల్ప కాలిక పర్యటనలో ఉన్న భారతీయులు స్వదేశానికి తిరిగి రావడానికి వీలుకల్పించేందుకు ఈ విమానాలు ఉపయోగ పడుతున్నాయి.
- మార్చి 1 నుంచి 7, 2026 మధ్య గల్ఫ్ ప్రాంతం నుంచి 52,000 కంటే ఎక్కువ మంది భారతీయులు సురక్షితంగా భారత్‌కు ప్రయాణించారు.
- అందులో 32,107మంది భారతీయ ఎయిర్‌లైన్స్ ద్వారా ప్రయాణించారు.
- రాబోయే రోజుల్లో మరిన్ని విమానాలు ప్రణాళికలో ఉన్నాయి.
- వాణిజ్య విమాన సర్వీసులు అందుబాటులో లేని దేశాల్లో ఉన్న భారతీయులు సమీపంలో అందుబాటులో ఉన్న వాణిజ్య విమానాల సమాచారం కోసం సంబంధిత భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి.
- విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత, సంక్షేమం భారత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత.
- సహాయం అవసరమైన వారికి సౌకర్యం కల్పించేందుకు ప్రాంతంలోని ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేస్తోంది.

## ఫొటోలు తీయవద్దు... సమస్యల్లో ఇరుక్కోవద్దు

యూఏఈ: గల్ఫ్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు పలు జాగ్రత్తలు పాటించాల్సిందిగా గల్ఫ్‌లోని భారత రాయబార కార్యాలయం విజ్ఞప్తి చేసింది. ఘటన స్థలాల ఫోటోలు/వీడియోలు తీసి డిజిటల్ లేదా సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో ప్రచురించడం / షేర్ చేయవద్దు. యుఏఈ అధికారులు హెచ్చరించినట్లుగా, ఘటనలు జరిగిన ప్రదేశాలు, నిషేధిత ప్రాంతాలు లేదా విమానాశ్రయాల లోపల అనుమతి లేకుండా ఫోటోలు లేదా వీడియోలు తీయడంపై ప్రస్తుతం నిషేధం ఉంది.

- మీ భద్రత కోసం, చట్టపరమైన సమస్యలను నివారించడానికి, యుఏఈలో ఉన్న భారతీయులు కింది సూచనలను తప్పనిసరిగా పాటించాలి.
- ఎలాంటి హెచ్చరిక అలర్ట్ వినిపించినప్పుడు వెంటనే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లి, మీ ప్రాంతానికి సంబంధించిన హెచ్చరిక తొలగించే వరకు అక్కడే ఉండాలి. బయటకు వెళ్లి ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి ప్రయత్నించవద్దు.
- ఘటన స్థలాల ఫోటోలు, వీడియోలు లేదా ప్రాజెక్టైల్/శ్రాప్నెల్ వల్ల జరిగిన నష్టం వంటి దృశ్యాలను డిజిటల్ లేదా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో షేర్ చేయడం లేదా ప్రచురించడం పూర్తిగా నివారించాలి.
- మీ ప్రాంతంలో శ్రాప్నెల్ పడినట్లయితే లేదా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. వారు పరిస్థితిని సురక్షితంగా, త్వరగా నిర్వహించడానికి ఇది సహాయపడుతుంది.
- ఆ ప్రదేశానికి దగ్గరగా వెళ్లకండి, ఏ భాగాన్నీ తాకే ప్రయత్నం చేయవద్దు.
- విమానాశ్రయాలలో రాకపోకల సమయంలో ఫోటోలు లేదా వీడియోలు తీయవద్దు.
- ప్రస్తుత ప్రాంతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, యుఏఈలో నివసిస్తున్న లేదా సందర్శిస్తున్న భారతీయులు స్థానిక చట్టాలు, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి.





## మహిళా దినోత్సవం...

# ఉరకలేసిన ఉత్సాహం






నాట్స్ ఆధ్వర్యాన షార్లెట్‌లో నింగినంటిన మహిళా దినోత్సవ సంబరాలు

# అత్యవసర సమయంలో ప్రాణరక్షణపై తానా శిక్షణ

### - సీపీఆర్, ఏఈడీ ట్రైనింగ్‌కు ఉత్సాహంగా హాజరైన యువత



నార్త్ కరోలినా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ టీమ్, శ్రీ సాయి గురుదేవ దత్త మందిరం, 'హార్ట్‌సేఫ్ వర్క్ ప్లేస్' సంయుక్త ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని కాంకర్డ్‌లో సిపిఆర్, ఎఇడి శిక్షణ, సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నుండి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 60 మంది హాజరై, ప్రాణాలను రక్షించే కీలక నైపుణ్యాలను ఉత్సాహంతో నేర్చుకున్నారు. కబారస్ కౌంటీకి చెందిన మిస్టర్ మాథ్యూ ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఆయన తన విలువైన సమయాన్ని వెచ్చించి, సిపిఆర్ పద్ధతులు, ఎఇడి పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించారు. ఆయన నైపుణ్యం, సహనం, ప్రత్యక్ష ప్రదర్శనలు పాల్గొన్న వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. అత్యవసర సమయాల్లో ఒకరిని ప్రాణాపాయం నుండి ఎలా కాపాడవచ్చో నేర్చుకునే అవకాశం లభించినందుకు హాజరైన వారంతా సంతోషం వ్యక్తం చేశారు. తానా నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఇంత అర్థవంతంగా నిర్వహించినందుకు శిక్షకుడు, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

డాక్టర్ నరేన్ కొడాలి (తానా ప్రెసిడెంట్, శ్రీనివాస్ లావు (ఇవిపి) నాయకత్వంతో ఈ ఆరోగ్య కార్యక్రమాలకు అండగా నిలిచారు. హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి ఏలూరి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, రవి (నాని) వడ్లమూడి (తానా అప్పల చియన్ రీజినల్ రిప్రజెంటేటివ్), నాగ పంచమర్తి (స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్), కిరణ్ కొత్తపల్లి (టీమ్ స్క్వేర్ చైర్), ఠాగూర్ మల్లినేని (ఫౌండేషన్ ట్రస్టీ) తమ మద్దతు, మార్గదర్శకత్వాన్ని అందించారు.

యువ వాలంటీర్ కీర్తన కొత్తపల్లి ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తన వంతు సహకారాన్ని అందించారు. ఇది యువతరంలో సేవా భావాన్ని ప్రతిబింబించింది. తానా షార్లెట్ టీమ్ వాలంటీర్ల కృషిని, వారి టీమ్ వర్క్‌ను అంతా ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తానా ఆరోగ్య అవగాహనను పెంచడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ధైర్యాన్ని, జ్ఞానాన్ని సామాన్యులకు అందిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటోంది.






# ఆ ప్రభుత్వాన్ని దేశం క్షమించదు



న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ముని మమతా ప్రభుత్వం అవమానించిందన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దేశంతోపాటు నారీ శక్తి క్షమించదని స్పష్టం చేశారు. దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఆమెను ఈ విధంగా అవమానించిందంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం తన పర్యటన సందర్భంగా మమతా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై రాష్ట్రపతి ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. శనివారం పశ్చిమబెంగాల్‌లో తన పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పెదవి విరిచారు. తన పర్యటన వేళ.. రాష్ట్రప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని ముర్ము వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యలపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. ఇవి బీజేపీ ఆదేశాలతో.. రాజకీయ పరమైనవని ముర్ము వ్యాఖ్యలను సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ వేదికగా 9వ అంతర్జాతీయ సంతాలి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. దేశ రాష్ట్రపతి హోదాగా అత్యున్నత పదవిలో ఉన్న ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ, ఆమె కేబినెట్ సహచరులు ఎవ్వరూ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇక ప్రోటోకాల్ ప్రకారం ఎయిర్ పోర్టులో ముర్ముకు వారెవ్వరూ స్వాగతం పలకలేదు.

అలాగే ఈ అంతర్జాతీయ సమావేశానికి భారీగా ప్రజలు హాజరుకారని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడింది. దాంతో ఈ సదస్సు వేదికను మరో ప్రాంతానికి మార్చింది. మొత్తం ఈ వ్యవహారంతో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఆరోపణలు గుప్పించింది. ఈ ఆరోపణలను సీఎం మమతా బెనర్జీతోపాటు ఆ పార్టీ నేతలు తిప్పికొట్టారు. మరో రెండు నెలల్లో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని.. అలాంటి వేళ మోదీ నేతృత్వంలోని బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోందంటూ సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.




## ఎయిరిండియా అదనపు సర్వీసులు

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది భారతీయ ప్రయాణికులకు ఊరట కలిగించేలా ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. తొమ్మిది అంతర్జాతీయ మార్గాల్లో అదనపు విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు పేర్కొంది. మార్చి 10 నుంచి 18 వరకు 78 విమానాలను అదనంగా నడపనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. న్యూయార్క్, లండన్, జపాన్‌లోని ఫ్రాంక్‌ఫర్ట్, ఆమ్స్టర్డ్మ్, జ్యూరిచ్, పారిస్, కొలంబో, మాలే మార్గాల్లో ఈ విమానాలు నడుస్తాయని ఎయిరిండియా పేర్కొంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీస్ డిమాండ్ పెరగడంతో అదనపు విమాన సర్వీసులు నడపాలని నిర్ణయించినట్లు ఎయిరిండియా తెలిపింది.. కాగా, అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం కారణంగా పలు భారత విమానయాన సంస్థలు ఇప్పటికే పశ్చిమాసియా దేశాలకు తమ విమాన సర్వీసులను నిలిపివేసిన సంగతి తెలిసిందే.

# వంటింట్లో వార్ ఎఫెక్ట్

- గ్యాస్, చమురేకాదు.. పరిశ్రమలపైనా పిడుగు!
- ఉక్కు, సిమెంటు, ఎరువులు సహా పారిశ్రామిక రంగాలపై ప్రభావం
- సంక్షోభంలో సాగు ఎగుమతులు
- రసాయన పరిశ్రమలకూ దెబ్బే
- సిమెంటు ధర భారీగా పెరిగే ఛాన్స్

**◆ యుద్ధం దెబ్బకు గ్యాస్ ధరలను పెంచిన చమురు సంస్థలు**



న్యూఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల ప్రభావం ఊహించినట్లుగానే భారత్‌పై పడింది. మొదటిగా వంటింటిపై ప్రభావం చూపుతోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు గ్యాస్ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరను రూ.60, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.115 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.965కు చేరింది. దేశ రాజదాని ఢిల్లీలో రూ.913, ముంబైలో 912.50, కోల్‌కతాలో రూ.930, చెన్నైలో రూ.928.50కు చేరాయి. పెరిగిన ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. ఇక 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్‌లో ఏకంగా రూ.2105.50కు పెరిగింది. ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా ఈ పెరుగుదల వర్తించనుంది. వీరు ఇకపై ప్రతి సిలిండర్‌కు రూ.613 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీరికి ఏడాదికి గరిష్ఠంగా 12 సిలిండర్లు అందజేస్తున్నారు. గతేడాది ఏప్రిల్ తర్వాత ఎల్పీజీ గ్యాస్ ధర పెరగడం ఇదే మొదటిసారి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి.. దాని ప్రభావం గ్యాస్ ధరలపై పడింది. అయితే గ్యాస్ ధరల తాజా పెరుగుదల పెద్దగా ప్రభావం చూపించేది కాదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. నలుగురు సభ్యులున్న కుటుంబం ఏడాదికి 4-5 సిలిండర్లు వినియోగిస్తుందనుకుంటే.. రోజుకు 80 పైసలు మాత్రమే పెరిగినట్లవుతుందని, కుటుంబంలోని ఒక్కో వ్యక్తిపై రోజుకు 20 పైసలు మాత్రమే అదనపు భారం పడుతుందని విశ్లేషిస్తున్నాయి. పైగా, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే.. మన దేశంలో గ్యాస్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయని చెబుతున్నాయి.

**పెట్రోలు, డీజిల్ ధరలు పెరగవు..!**

ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయన్న ఆందోళన దేశ ప్రజల్లో నెలకొంది. అయితే ఈ ధరలు పెరగబోవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో ఇంధన నిల్వలు మెరుగుపడుతున్నాయని, హోర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా క్రూడాయిల్ దిగుమతిని 10 శాతం పెంచుకున్నామని, ఇంతకుముందు 60 శాతంగా ఉన్న దిగుమతులు ప్రస్తుతం 70 శాతానికి పెరిగాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ చర్య దేశంలో ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసి.. ధరలు పెరగకుండా నిరోధిస్తుందని తెలిపాయి. మరోవైపు దేశంలో ఇంధన నిల్వల కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెట్రోలియం, సహజ వాయువు శాఖల మంత్రి హరద్దీపసింగ్ పురి శుక్రవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

**సిమెంటు ధరలు పైపైకి..ఎరువులు,స్టీల్ ఇలా..**

నిర్మాణరంగానికి సంబంధించి కీలకమైన లైమ్ స్టోన్‌ను, జిప్సమ్‌ను దిగుమతి చేసుకుంటున్నామని.. ఈ రెండు ఖనిజాల సరఫరాపై ప్రభావం పడితే నిర్మాణరంగం కుదేలయ్యే ప్రమాదం ఉందని జీటీఆర్ఐ తెలిపింది. యుద్ధం ప్రభావం కీలకమైన ఎరువులు, స్టీల్ ఉత్పత్తిపై పడనుందని జీటీఆర్ఐ వెల్లడించింది. పశ్చిమాసియా నుంచి 420 మిలియన్ డాలర్ల విలువైన సల్ఫర్‌ను భారత్ దిగుమతి చేసుకుంటోంది. సల్ఫ్యూరిక్ యాసిడ్ ఉత్పత్తిలో దీనిని వినియోగిస్తున్నారు. ఇది ఎరువుల ఉత్పత్తిలోను, పలు రసాయన పరిశ్రమలకు కీలకంగా ఉంది. డైరెక్ట్ రెడ్యూస్డ్ ఐరన్(డీఆర్ఐ)ను భారత్ దిగుమతి చేసుకుని.. దీనిని ఉక్కు తయారీకి వినియోగిస్తోంది. కాపర్ వైర్ కూడా పశ్చిమాసియా నుంచే దిగుమతి అవుతోంది. యుద్ధ ప్రభావం వీటిపై స్పష్టంగా పడే అవకాశం ఉందని జీటీఆర్ఐ తెలిపింది.



## కువైట్‌లో చమురు ఉత్పత్తి బంద్

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో చమురు ఉత్పత్తిని, ఎగుమతులను నిలిపివేస్తున్నట్లుగా కువైట్ శనివారం ప్రకటించింది. ఇప్పటికే ఖతర్, ఇరాక్ ఈ ప్రకటన చేశాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో తీవ్ర ప్రకంపనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అరేబియా సముద్రంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో నౌకాయానం స్తంభించిపోయి పలు దేశాల్లో చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పుడు ఏకంగా చమురు ఉత్పత్తే నిలిచిపోతే పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉంది. దీని ప్రభావం భారత్ మీద కూడా గణనీయంగా ఉండనుంది. బ్యారెల్‌కు కేవలం ఒక్క డాలర్ పెరిగినా భారత్‌పై రూ.16 వేల కోట్ల అదనపు భారం పడుతుందంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలోనే, ఉద్రిక్తతలు నెలకొన్న అరేబియా సముద్రం కాకుండా.. ఎర్ర సముద్ర తీరంలోని యాన్బూ నుండి చమురు కొనుగోలు చేయడానికి సౌదీ అరేబియాతో భారత్ ఒప్పందం చేసుకుంది. రష్యా చమురు, గ్యాస్ కూడా ఇదే ఎర్ర సముద్రం మార్గం గుండా భారత్‌కు చేరుకొంటుంది. వివిధ దేశాలకు చెందిన ఎల్పీజీ ట్యాంకర్లతో పాటు దాదాపు 600 నౌకలు ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నిలిచిపోయాయి.

# జేడీయూలోకి నితీశ్ తనయుడు



పాట్నా: బిహార్ జనతాదళ్ యునైటెడ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ నాయకత్వంలో జనరేషన్ మార్పునకు సంకేతంగా బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ లాంఛనంగా జేడీయూలో ఆదివారం చేరారు. పార్టీ ప్రముఖులు, కేంద్ర నేతలు, కార్యకర్తల సమక్షంలో పాట్నాలోని జేడీయూ ప్రధాన కార్యాలయంలో ఆయన పార్టీలో చేరారు. 40 ఏళ్ల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన నిశాంత్‌కు కేంద్రమంత్రి రాజీవ్ సిన్హా లలన్, జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా తదితరులు పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. నితీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ వేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటు చేసుకుంది. జేడీయూలో లాంఛనంగా చేరిన అనంతరం నిశాంత్ మాట్లాడుతూ తన తండ్రి రాజ్యసభకు వెళ్లాలనుకోవడం ఆయన వ్యక్తిగత నిర్ణయమని, దానిని అంతా గౌరవించాలని కోరారు. ఆయన గైడెన్స్‌లోనే పనిచేస్తామని, పార్టీ పటిష్టతకు తాను కృషి చేస్తానని చెప్పారు. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన తన తండ్రి ఇరవై ఏళ్లలో రాష్ట్రానికి ఎంతో చేశారని ప్రశంసించారు. రాష్ట్రాభివృద్ధికి నితీశ్ చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని అన్నారు.

**కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా..**

కాగా, నితీశ్‌కుమార్ రాజీనామా అనంతరం కొత్త ప్రభుత్వంలో నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్టు నితీష్ సన్నిహితుడు ఒకరు తెలిపారు.

# ఖరారైన ఇరాన్ కొత్త సుప్రీం

## భద్రతా కారణాలరీత్యా ప్రకటనకు సమయంపట్టొచ్చు



ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలి ఖమేనీ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణించినప్పటినుంచి కొత్త నేతను ఎన్నుకునేందుకు అక్కడి ప్రభుత్వం లోని అగ్రనేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే, తాజాగా ఇరాన్‌కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఎన్నిక కోసం ఇరాన్‌లోని అతిపెద్ద పాలక వ్యవస్థ అయిన అసెంబ్లీ సమావేశమైంది. మత గురువులు ఈ అసెంబ్లీలో నిపుణులుగా ఉంటారు. మొత్తం 88మందికి సభ్యత్వముంటుంది. వీరంతా కలిసి ఆదివారం ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్టు తెలుస్తోంది. కానీ, దీనిపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా సమయం పట్టవచ్చు. కారణం.. నిబంధనలే! అన్ని నిబంధనలు, మార్గదర్శకాల్ని అనుసరించి మాత్రమే కొత్త సుప్రీం లీడర్ పేరును ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం 88మంది సభ్యులు వ్యక్తిగతంగా అసెంబ్లీకి రావాలి. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సాధ్యంకాదని కొందరు మత గురువులు అంటున్నారు. భద్రతా కారణాలరీత్యా అందరూ ఒకేచోటుకు రావడం వీలుకాదని, దీనివల్ల శత్రువులకు అవకాశం ఇచ్చినట్లవుతుందని కొందరి వాదన. ఈ విషయంలో వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకోసం కొత్తనేతను ఎన్నుకున్నప్పటికీ పేరును మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు.

అయితే,తన తర్వాత కొత్త నేతను నాయకుడిగా ఎన్నుకోవాలంటే అతడిని ఇరాన్ శత్రువులు అతిగా ద్వేషించేవాడై ఉండాలని ఖమేనీ చెప్పినట్టు అయతొల్ల మోహ్సేన్ హైదరి అన్నాడు. అమెరికా కూడా అతడి పేరు చెప్పి ఉండాలని సూచించినట్టు వెల్లడించాడు. అందువల్ల అలాంటి నేతనే ఎన్నుకుంటామని తెలిపాడు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం.. అయతొల్లా ఖమేనీ కొడుకు మొజ్తాబా ఖమేనీనే సుప్రీం లీడర్‌గా ఎన్నుకునే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. అయితే, అతడి ఎంపికను తాను వ్యతిరేకిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నాడు.



## 'ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజులున్నాయ్'

ఇరాన్‌పై భీకర దాడులు కొనసాగుతోన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ముందు ముందు ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజులు ఇస్తామన్నారు. ప్రజలు ఆ దేశంలోని ప్రభుత్వాన్ని పడగొట్టే క్షణం దగ్గరలో ఉందన్నారు. ఈ దాడులతో తాము ఇరాన్‌ను విభజించడానికి ప్రయత్నించట్లేదని.. నిరంకుశ పాలననుంచి ఆ దేశానికి విముక్తి కలిగించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇరాన్ విషయంలో తమ ప్రణాళికలోని తదుపరి దశను త్వరలో చేరుకోబోతున్నామని నెతన్యాహు అన్నారు. ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో కీలక నేతలను కోల్పోయి.. ఇరాన్ ప్రభుత్వం ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందని నెతన్యాహు అన్నారు. ఆ దేశంలోని ప్రస్తుత పాలనను అస్థిరపరచడానికి.. ప్రభుత్వంలో మార్పులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్కడి పాలకవర్గాన్ని గద్దె దించడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. ఆ దేశ ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలే స్వయంగా పడగొట్టాలన్నారు. అప్పుడే ఇరాన్– ఇజ్రాయెల్లలో శాంతి నెలకొంటుందని తెలిపారు.

## పూజలో ఉన్నవారిపై బాంబులు

## బంగ్లాదేశ్‌లో దారుణం...



బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా మరో ఘటన చోటుచేసుకుంది. కోమిల్లా ప్రాంతంలో శనివారం పూజ చేసుకుంటున్న హిందువుల బృందంపై గుర్తు తెలియని దుండగులు బాంబులు విసిరారు. భయభ్రాంతులకు గురైన ప్రజలు పరుగులు పెట్టారు. పూజా కార్యక్రమానికి హాజరైన పలువురు ఈ ఘటనలో గాయపడినట్టు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. పూజారి కేశవ్ చక్రవర్తి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో ఆ దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి దేశంలోని హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు పదుల సంఖ్యలో హిందువులు ప్రాణాలు కోల్పోయారు.

# లెబనాన్‌పై విరుచుకుపడిన ఇజ్రాయెల్

- ఇప్పటివరకూ 48మంది దుర్మరణం
- ఇజ్రాయెల్ సైనికుడి అస్తికల కోసం వెతికిన సైన్యం



లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగింది. దక్షిణ లెబనాన్, నబాతే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ సైన్యం దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో సర్ అల్ ఘబ్రియాలోని మూడంతస్తుల బిల్డింగ్‌పై దాడి చేయడంతో అందులోని 19మంది మరణించినట్టు సమాచారం. మృతుల్లో పిల్లలు కూడా ఉన్నారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ దాడి చేస్తోంది. ఈ దాడుల్లో 12మంది మరణించారు. మొత్తంగా ఆదివారం ఉదయం వరకు ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 47మంది మరణించినట్టు లెబనాన్ ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు వెల్లడించింది. లెబనాన్‌పై ఇంకా దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు.. 40ఏళ్ల క్రితం కనిపించకుండా పోయిన ఇజ్రాయెల్ పైలట్ రాన్ అరద్ అస్థికల కోసం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది ఇజ్రాయెల్. ఈ క్రమంలో లెబనాన్ దేశంలోకి దూసుకెళ్లిన ప్రత్యేక దళాలు అక్కడి ఒక గ్రామంలో అతడి అస్థికల కోసం వెతుకులాట ప్రారంభించాయి. అయినప్పటికీ, అతడి సమాధి, ఇతర వివరాలు వంటివేవీ గుర్తించలేదు. 1986లో ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ నేవిగేటర్ అయిన రాన్ అరద్ అనే పైలట్ నడుపుతున్న విమానాన్ని అప్పటి యుద్ధంలో లెబనాన్ కూల్చింది. అప్పటినుంచి అతడి ఆచూకీ, వివరాలేవీ తెలియరాలేదు. అయితే, నమిషిత్ గ్రామంలోని బెక్కా వ్యాలీలోని సమాధివద్ద అతడి అస్థికలు, సమాధి ఉండొచ్చనే సమాచారంతో అక్కడికి ఇజ్రాయెల్ సైన్యం వెళ్లింది. ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక కమాండోలు ఆ ప్రాంతంలో హెలికాప్టర్లనుంచి తాళ్లతో దిగారు. సమాధుల వద్ద వెతికారు. అయితే, రాన్ అరద్‌కు సంబంధించిన ఆనవాళ్లు దొరకలేదు. అలాగే కొన్ని సమాధులు తవ్వి ఉండటం అనుమానాలకు తావిచ్చింది. అయితే, 4 దశాబ్దాలైనా తమ దేశ సైనికుడి అస్థికల కోసం ఇజ్రాయెల్ వెతుకుతూనే ఉండటం విశేషం. తమ సెర్చ్ ఆపరేషన్ ఇంకా ముగియలేదని, అతడి అస్థికల కోసం ప్రయత్నిస్తూనే ఉంటామని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది.

## భారత్-చైనాలు ప్రత్యర్థులు కాదు

భారత్, చైనా దేశాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉండాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఒకరికొకరు ముప్పు అని భావించకుండా అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలన్నారు. వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపర్చుకునే విషయానికి ఇరుదేశాలు కట్టుబడి ఉండాలని సూచించారు. 2024లో కజాన్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల సమావేశం జరిగిందని, అప్పటినుంచి ఇరుదేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందని వాంగ్ యీ అన్నారు. గత ఏడాది తియాంజిన్‌లో ఇరుదేశాల నేతలు మరోసారి భేటీ అయిన తర్వాత మరింత మెరుగుదల కనిపించిందని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డుస్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయన్నారు. భారత్, చైనా సత్సంబంధాలు, స్నేహాన్ని కాపాడుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించాలని, అభివృద్ధిపై



దృష్టి సారించాలని అభిప్రాయపడ్డారు. పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా, భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలు కలిగి ఉన్నాయని వాంగ్ అన్నారు. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయని చెప్పారు. విభజనవాదం, ఘర్షణలు అభివృద్ధిని దెబ్బతీస్తాయన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు సైన్యాల మధ్య జరిగిన ఘర్షణతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే పలు దఫాలుగా చర్చలు జరిపిన భారత్, చైనా దేశాలు పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు తీసుకున్నాయి.

## ట్రంప్.. మూల్యం చెల్లించక తప్పదు

### ఖమేనీ మృతిపై ఇరాన్ హెచ్చరిక

ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీపై దాడికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చరించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి మృతికి ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మేము ట్రంపును వదిలిపెట్టం. ఖమేనీ మృతికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. దాడుల్లో మా



నాయకుడితో సహా అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది సాధారణ విషయం కాదు. దీనికి తగిన రీతిలో మేం ప్రతీకారంతీర్చుకుంటాం' అని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుద్ధం నేపథ్యంలో అనేకమంది అమెరికన్ సైనికులను తాము బంధించామని అలీ మరో పోస్టులో పేర్కొన్నారు. వారిని జైళ్లలో ఉంచినట్టు తెలిపారు. ఇరాన్ దాడుల్లో ఆరుగురు యూఎస్ సైనికులే ప్రాణాలు కోల్పోయారంటూ ట్రంప్ తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారన్నారు. నిజానికి చాలామందే చనిపోయారన్నారు. కొన్ని రోజుల తర్వాత ప్రమాదాలు, కల్పిత సంఘటనలతో మృతుల సంఖ్యను పెంచేస్తారని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులపై లారిజాని స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోని యూఎస్ బలగాలు బందీగా తీసుకెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. వెనెజువెలాలో మాదిరిగా ఇరాన్‌లోనూ కూడా త్వరగా యుద్ధం ముగించేయాలనుకున్నారని.. కానీ, అది విఫలమైందన్నారు. అయితే, యూఎస్ సైనికులను బంధించామంటూ లారిజాని చేసిన ఆరోపణలను అమెరికా ఖండించింది. ఇవి ఆ దేశ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలకు మరో నిదర్శనం అని సెంటాకామ్ ప్రతినిధి మీడియాతో అన్నారు.

చైతన్యరథం





# టీ20 ప్రపంచకప్ మనదే

❑ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై జయభేరి ❑వరుసగా మూడోసారి విజేతగా భారత్ ❑ మరోసారి సత్తాచాటిన సంజూశాంసన్ ❑రాణించిన అభిషేక్, ఇషాన్‌కిషన్







భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో మూడుసార్లు విజేతగా నిలిచిన జట్టుగా అవతరించింది. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు స్కోరు చేసింది. అనంతరం న్యూజిలాండ్‌ను 154/10కే పరిమితం చేసి సూపర్ విక్టరీ సాధించింది. న్యూజిలాండ్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై కివీస్ జయభేరీ సాధించడంలో కీలకపాత్ర పోషించిన ఫిన్ అలెన్.. ఈసారి త్వరగానే పెవిలియన్ చేరిపోయాడు. 7 బంతుల్లో 9 రన్స్ చేసి.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర (1), గ్లెన్ ఫిలిప్స్ (5), మార్క్ చాప్‌మన్ (3) త్వరగానే పెవిలియన్ చేరిపోయారు. దీంతో 47 పరుగులకే కివీస్ 3 వికెట్లు కోల్పోయింది. అయితే ఓ పక్క వికెట్లు పడుతున్నా.. విధ్వంసకర ఓపెనర్ టిమ్ సెఫర్ట్ క్రీజులో ఉండటంతో కివీస్ విజయంపై ఆశలు కోల్పోలేదు. కానీ వరుణ్ చక్రవర్తి.. టిమ్ సెఫర్ట్‌కు చెక్ పెట్టాడు. 26 బంతుల్లో 52 రన్స్ చేసిన తర్వాత అతడిని పెవిలియన్‌కు పంపించాడు. దీంతో న్యూజిలాండ్ ఓటమి దాదాపుగా ఖరారైపోయింది. ఛేదించాల్సిన లక్ష్యం భారీగా ఉండటంతో కివీస్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు న్యూజిలాండ్.. 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్.. 96 పరుగుల తేడాతో విక్టరీ నమోదు చేసింది. భారత బౌలర్లలో పేస్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్ మూడు వికెట్లు తీశాడు. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ ఒక్కో వికెట్



పడగొట్టారు. వీరితో పాటు ఇషాన్ కిషన్ కూడా.. న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఏకంగా మూడు క్యాచ్‌లు (టిమ్ సెఫర్ట్, రచిన్ రవీంద్ర, డేరిల్ మిచెల్) పట్టాడు.

### మరోసారి సంజూ శాంసన్ దూకుడు

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. భారీ స్కోరు చేయడంలో టాప్-3 బ్యాటర్లు కీలకపాత్ర పోషించారు. సంజూ శాంసన్ (46 బంతుల్లో 89 రన్స్), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52 రన్స్), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 54 రన్స్) చేశారు. చివరి ఓవర్లలో దూబే 2 సిక్సులు, 3 ఫోర్లు కొట్టడంతో 24 పరుగులు వచ్చాయి. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్.. 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు స్కోరు చేసింది. ఇక ఈ విజయంతో టీమిండియా.. మూడుసార్లు టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను దక్కించుకున్న చరిత్ర లిఖించింది.











## ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత్‌పై ఆసీస్ ఘనవిజయం


ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత మహిళల జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. పెర్త్‌లోని వాకా స్టేడియంలో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో దారుణంగా ఓడింది. తొలుత టీ20 సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్న భారత్.. ఆతర్వాత జరిగిన వన్డే సిరీస్‌ను ఆసీస్‌కు సమర్పించుకుంది. తాజాగా ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో కూడా ఓడి సిరీస్‌ను కోల్పోయింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ .. 62.4 ఓవర్లలో 198 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ బౌలర్లలో అన్నాబెల్ సదర్‌ల్యాండ్ 4, లూసీ హ్యామిల్టన్ 3, డార్సీ బ్రౌన్ 2 వికెట్లు సాధించారు. భారత తొలి ఇన్నింగ్స్‌లో జెమీమా రోడ్రిగ్స్ (52) ఒక్కరే అర్ధ శతకంతో రాణించారు. షఫాలీ వర్మ (35), ఆఖర్లో కశ్వీ గౌతమ్ (34 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో టీమిండియా ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 323 పరుగుల భారీ స్కోర్ చేసింది. బంతితో సత్తా చాటిన సదర్‌ల్యాండ్ బ్యాట్‌తోనూ చెలరేగి సూపర్ సెంచరీ (129)తో ఆకట్టుకుంది. ఎల్లిస్ పెర్రీ (76) అర్ధ సెంచరీతో రాణించంది. ఇక 125 పరుగులు వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ బ్యాటర్ల.. ఆసీస్ బౌలర్ల ధాటికి విలవిల్లాడారు. తొలి ఇన్నింగ్స్ కంటే దారుణంగా రెండో ఇన్నింగ్స్ సాగింది. ఆసీస్ బౌలర్ల దెబ్బకు 149 పరుగులకే ఆలౌటైంది. హ్యామిల్టన్ 3, అలానా కింగ్ 2, ఆష్లే గార్డ్‌నర్2, సదర్‌ల్యాండ్ 2, డార్సీ బ్రౌన్ ఒక వికెట్ సాధించారు. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ప్రతీక రావల్ (63) ఒంటరిపోరాటం చేసింది. అనంతరం 25 పరుగుల అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. కేవలం 4.3 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా సునాయసంగా విజయాన్ని అందుకుంది. జార్జియా వాల్ 16, లిచ్‌ఫీల్డ్ 11 పరుగులతో అజేయంగా నిలిచారు. ఈ ఏకైక మ్యాచ్ మూడో రోజు తొలి సెషన్‌లోనే ముగిసింది.

# ఓటీటీకి ఫంకీ



విశ్వక్ సేన్, 'జాతి రత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన లేటెస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఫంకీ' ఇప్పుడు డిజిటల్ సందడికి సిద్ధమైంది. వాలెంటైన్స్ సందర్భంగా ఫిబ్రవరి 13న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్‌వద్ద తనదైన కామెడీతో ప్రేక్షకులను నవ్వించింది. తాజాగా సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్‌ను ఖరారు చేసుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకోగా, మార్చి 13నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్టు ప్రకటించింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ చిత్రం అందుబాటులోకి రానుంది. ఒక యువ దర్శకుడు తన సినిమాను పూర్తి చేసే క్రమంలో ఎదుర్కొనే వింతైన పరిస్థితులు, బడ్జెట్ తలపోట్లు మరియు అనుదీప్ మార్క్ 'సిల్లీ హ్యూమర్' చుట్టూ కథ తిరుగుతుంది. కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన చిత్రంలో నరేశ్, వీటీవీ గణేశ్ తమ కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. థియేటర్లలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, అనుదీప్ కేవీ స్టైల్ కామెడీని ఇష్టపడే ఓటీటీ ప్రేక్షకులకు 'ఫంకీ' ఒక క్రేజీ ఛాయిస్ కానుంది.

## రౌడీ.. రిస్క్ చేస్తున్నాడా?



హీరో విజయ్ దేవరకొండ రీసెంట్‌గా వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నాని వివాహమాడాడు. పెళ్లి వేడుకలు ముగియడంతో త్వరలోనే ఇద్దరూ తమ సినిమా పనుల్లో బిజీ కానున్నారట. విజయ్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. వాటిలో ఒకటి రౌడీ జనార్ధన్ కాగా, మరొకటి రణబాలి. ఈ ప్రాజెక్టులపై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాల తర్వాత విజయ్ దేవరకొండ మరో కొత్త దర్శకుడితో సినిమా చేయబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఆ దర్శకుడే శౌర్యువ్. ఆయన గతంలో నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కించిన హాయ్ నాన్న సినిమాతో గుర్తింపు పొందారు. కమర్షియల్‌గా పెద్ద విజయం కాకున్నా, కథా భావోద్వేగాల పరంగా ఆ సినిమా మంచి స్పందన పొందింది. ఇటీవల శౌర్యువ్ చెప్పిన కథ విజయ్ దేవరకొండకు నచ్చడంతో ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని అంటున్నారు. మాస్ ఇమేజ్‌వున్న 'రౌడీ జనార్ధన', 'రణబాలి' వంటి సినిమాల తర్వాత శౌర్యువ్‌వంటి క్లాస్ టచ్ ఉన్న దర్శకుడితో సినిమా చేయడం కొంత రిస్క్ అన్నది విశ్లేషకుల మాట. విజయ్ అభిమానుల్లోనూ ఇదే చర్చ ఉంది. అయినప్పటికీ కథ బలంగావుంటే కాంబినేషన్ మంచి ఫలితాన్ని ఇవొచ్చని కూడా కొందరంటున్నారు.



## ఇంటివాడవుతున్న బెల్లంకొండ

టాలీవుడ్‌లో వరుస పెళ్లిళ్లతో సందడి నెలకొంది. ఇటీవల విజయ్ దేవరకొండ, అల్లు శిరీష్‌వంటి స్టార్ హీరోలు తమ బ్యాచిలర్ లైఫ్‌కు స్వస్తి పలకగా, తాజాగా ఆ జాబితాలోకి యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ చేరాడు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో ఆయన నిశ్చితార్థ వేడుక అత్యంత సన్నిహితుల మధ్య ఘనంగా జరిగింది. శ్రీనివాస్ వివాహం చేసుకోబోయే అమ్మాయి పేరు కావ్య. ఆమె హైదరాబాద్‌కు చెందిన వారు కాగా, సినిమారంగానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి. వీరిద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని, పెద్దల అంగీకారంతో ఇప్పుడు ఈ బంధాన్ని నిశ్చితార్థం ద్వారా అధికారికం చేశారని సమాచారం. ఈ వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్తవంటి సినీ ప్రముఖులు హాజరై జంటను ఆశీర్వదించారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడిగా 'అల్లుడు శీను'తో ఎంట్రీ ఇచ్చిన సాయిశ్రీనివాస్, ప్రస్తుతం కెరీర్‌పరంగా కూడా బిజీగా ఉన్నాడు. ఆయన నటిస్తున్న 'హైందవ', 'టైసన్ నాయుడు' చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఒకపక్క కెరీర్, మరోపక్క వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం మొదలవుతుండటంతో అభిమానులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు.

## హాట్‌కేకుల్లా 'ధురంధర్-2' టికెట్లు

పాన్ ఇండియా ఆడియెన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అవైటెడ్ సీక్వెల్ చిత్రమే ధురంధర్-2. దర్శకుడు ఆదిత్య ధర్, హీరో రణ్వీర్ సింగ్ కలయికలో వస్తున్న భారీ యాక్షన్ స్పై డ్రామా ఇప్పుడు బుకింగ్స్‌లో భారీ రెస్పాన్స్‌ని దక్కించుకుంది. ధురంధర్-2 టికెట్స్‌ని ప్రీమియర్స్ కోసం పెడితే ఇండియా వైడ్‌గా అప్పుడే లక్షకిపైగా టికెట్లు తెగినట్టు పివిఆర్ ప్రకటించింది. దీనితో సినిమా హవా ఎలా ఉండనుందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో హిందీ వెర్షన్‌తో పాటుగా తెలుగు వెర్షన్ బుకింగ్స్ కూడా కీలక పాత్ర పోషించాయని చెప్పడంలో సందేహం లేదు. ఆల్రెడీ మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. ఆ నమ్మకానికి తగ్గట్టుగానే సినిమా బుకింగ్స్ కూడా నెక్స్ట్ లెవెల్లో కనిపిస్తున్నాయి. జస్ట్ టాక్ ఒకటిపడితే ఇక ధురంధర్-2ని ఆపడం ఎవరితరం కూడా కాదు. సో ఆ బిగ్ డే ఎలా ఉంటుందో చూడాల్సిందే.





## అదే నిజమైతే.. రేర్ రికార్డే

హీరో మహేశ్ బాబు, డైరెక్టర్ రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఓవర్సీస్‌లోనూ క్రేజ్ కంటిన్యూ అవుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఓ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సినిమా ఓవర్సీస్ హక్కులకుగానూ (భారతీయ భాషలకు సంబంధించి) ఏకంగా రూ.160 కోట్ల ఆఫర్ ప్రకటించినట్టు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. దీనిపై చిత్ర బృందం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే.. ఓవర్సీస్ రైట్స్‌కిగానూ ఇన్ని రూ.కోట్లు దక్కించుకున్న తొలి భారతీయ సినిమా ఇదే అవుతుంది. ఇదో రేర్ రికార్డు. రొటీన్‌కు భిన్నంగా టైటిల్ గ్లింప్స్‌నే కథ, దానిస్థాయి ఎలాంటిదో ఆడియన్సుకు పరిచయం చేశారు రాజమౌళి. ఈ ఫాంటసీ-మైథలాజికల్ మూవీలో మహేశ్ రాముడిగానూ కనిపించనున్నారు. మందాకినిగా ప్రియాంకా చోప్రా, కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమార్ విలన్‌గా నటిస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న సినిమా విడుదలకానుంది. 120 దేశాల్లో సినిమాను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. అత్యధిక దేశాల్లో రిలీజ్ అయిన భారతీయ సినిమాగానూ 'వారణాసి' నిలవనుంది.



## అదే నేను చేసిన మిస్టేక్!

తెలుగు నటి లయ తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సాంప్రదాయ పాత్రల్లో నటిస్తూ కుటుంబ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంది. కథానాయికగా 'స్వయంవరం' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న లయ.. తర్వాత 'ప్రేమించు', 'మనసున్న మారాజు', 'హనుమాన్‌జంక్షన్', 'శివరామరాజు', 'అదిరిందయ్యా చంద్రం' వంటి చిత్రాల్లో నటించి మంచి విజయాలు అందుకుంది. 'తమ్ముడు' సినిమాతో సెకెండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టిన లయ తాజాగా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే ఫ్యామిలీ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సందర్భంగా లయ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "కూతురు శ్లోకాకు నటనపై ఆసక్తి ఉంది. గతంలో ఒక సినిమాలో చిన్నపాటి పాత్రలో నటించిన శ్లోకా భవిష్యత్తులో సినిమాల్లో రాణించాలని కోరుకుంటోంది. సరైన అవకాశం వస్తే ఆమెనూ ప్రేక్షకుల ముందుకు తేవాలని ఆలోచిస్తున్నా. అలాగే 'సాంప్రదాయిని.." చిత్రంలో వచ్చే పాటలో 'పాయ' అనే పదం తెలియదని, తర్వాత అది ఒక నాన్‌వెజ్ వంటకమని తెలిసి ఆశ్చర్యపోయానన్నారు నవ్వుతూ. ఒకసారి పూర్తి కథ వినకుండా నిర్ణయం తీసుకోవడం వల్ల మంచి అవకాశం కోల్పోయానని చెప్పారు. 'అరవింద సమేత' సినిమాలో జగపతిబాబుకి భార్య పాత్రకు ఆఫర్ వచ్చినప్పటికీ అది చిన్న పాత్ర అనుకుని తిరస్కరించానని గుర్తు చేసుకున్నారు. సినిమా విడుదలైన తర్వాత ఆ పాత్ర ఎంత ప్రభావవంతమో తెలిసి బాధపడ్డానని చెప్పారు. అమెరికాలో స్థిరపడిన తర్వాత కూడా నటనపై తన ఆసక్తి తగ్గలేదని లయ పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన 'తమ్ముడు' సినిమా కోసం బరువు పెరగాలని చెప్పడంతో ప్రత్యేకంగా ప్రయత్నించి బరువు పెరిగానని లయ చెప్పుకొచ్చారు.

## ఓటీటీకి సిద్ధమైన 'కపుల్ ఫ్రెండ్లీ'

యంగ్ హీరో సంతోష్‌శోభన్, మానస వారణాసి జంటగా నటించిన యూత్ ఫుల్ రొమాంటిక్ డ్రామా'కపుల్ ఫ్రెండ్లీ' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న థియేటర్లలోకి వచ్చిన చిత్రం విమర్శకులు, ప్రేక్షకులనుంచి యావరేజ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్టు సమాచారం. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 13న స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. కేవలం తెలుగు, తమిళ భాషల్లోనే కాకుండా, ఇతర దక్షిణాది భాషల్లో కూడా ఒకేసారి అందుబాటులోకి వస్తుందని సమాచారం. థియేటర్లలోకంటే ఓటీటీలో ఈ తరహా ప్రేమ కథలకు మంచి ఆదరణలభిస్తుండటంతో, డిజిటల్ రిలీజ్ తర్వాత ఈ సినిమాకు మరింత మెరుగైన రెస్పాన్స్ వస్తుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, యోగిబాబు, గోపరాజు రమణ కీలకపాత్రలు పోషించారు. యువీ కాన్సెప్ట్స్ మరియు విఆర్ గ్లోబల్ మీడియా పతాకాలపై అజయ్ కుమార్ రాజు పి నిర్మించిన సినిమాకు ఆదిత్య రవీంద్రన్ సంగీతం సమకూర్చారు.

